Reg. No. 1118. వెలవత్రికి రెండు అణాలు

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 10-8-43 No. 110

# ఆహార సమస్య విషయమై స్థితికి భారత ప్రభుత్వం వారి బాధ్యత

## ప్రభుత్వ విధానంపై కేంద్ర శాసనసభ్యుల విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9:—

నేడు భారత ఎసెంబీ సభలో ఆహారశాఖసభ్యుడగు సర్ అజిజుల్ హక్ గారు ఆహారసమస్య విషయమై చర్చ ప్రారంభించుచు ప్రభుత్వమువారెదుర్కొనవలసిన యిబ్బందులను ఆటంకములను వివరించి యిట్లు చెప్పిరి:-

నిరంతరముగా చర్యలైకొనుటవల్ల ఈ సంవత్సరము మొదటి ఆరుమాసములలో గొప్పకష్టములను దాటగలిగితిమి. ప్రస్తుత సమయమున అనేక కష్టములు కలవు. ముందనేక కష్టములు కలుగవచ్చును. ఈ కష్టములన్నిటిని తొలగించుటకు నా డిపార్టుమెంటువారు సర్వప్రయత్నములు గావింతురు.

### అందరు సహాయము చేయవలెను

ప్రభుత్వమువారి ప్రయత్నముల కందరు తోడ్పడవలసియున్నది. రాష్ట్రములతోను సంస్థానములతోను స్థితిగతులను చర్చించుటకు మేము కొన్ని సభలు నేర్పాటు చేసితిమి. ఈ సభలలో జరుగు చర్చల మూలకముగా సహకార సుహృద్భావము, సహకారభావము యేర్పడునని ఆశించుచున్నాను. మాకు సహాయము చేయనివారు, స్వప్రయోజనమును, స్వలాభమును మాత్రమే విచారించుచు యితరుల గతి విచారింపనివారును ఈ దేశములో నింకను కలరు. ఇట్టివారి యొక్కయు, ధనాదికమును దాచువారి యొక్కయు, స్వార్థలేమను వ్యాపారుల యొక్కయు, చర్యలను ప్రజలు తీవ్రముగా నిరసింపవలెను. మేమును, మాతో సన్నిహితముగా కలిసి పని చేయు రాష్ట్రీయ ప్రభుత్వములవారును యిట్టివారు తప్పించుకొనిపోకుండ చేయుటకు సర్వప్రయత్నములు గావింపగలము.

### తూర్పు ప్రాంతమున స్వేచ్ఛా వాణిజ్యము

మే ప్రారంభమున బెంగాలునందలి స్థితిగతులు మహావిషమరూపము దాల్చెను. ఆ రాష్ట్రమునందు ఆహారధాన్యముల కొరత విశేషముగా నేర్పడుటచే యుద్ధపరిశ్రమల వర్తకుల ఏజంట్లను అరెస్టుచేసి ప్రాసిక్యూటు చేసిరనియు, మార్దుమధ్యమునందున్న సరకును పట్టుకొనిరనియు తెలియుచున్నది. ఈ కారణముచేత స్వేచ్ఛావాణిజ్య విధానము అమలుకాలేదు. ఒక రాష్ట్రములో 30 లక్షలమణుగుల ధాన్యము అదనముగా నుండెను. ఆ రాష్ట్రము జనవరినుండి ఏప్రిల్ వరకు ధరలు చాలా తక్కువగా నున్నప్పుడు తమకుగాను బియ్యముకొనక స్వేచ్ఛావాణిజ్య విధానము అమలులోనికి వచ్చిన తరువాతి చాలా ధాన్యము కొని నిలవచేయబ్రయత్నించెను.

భారతదేశమంతట స్వేచ్ఛావాణిజ్యమును నెలకొల్పవిషయమై అప్పుడు మేము విచారించుచుంటిమి. లోటురాష్ట్రములకు సప్లయిలు వచ్చుటకును, ధరలు తగ్గుటకును, వివిధప్రాంతముల అవసరములనుబట్టి సప్లయిలను విభజించుటకును యిది ఒక్క మార్గమని తలచుచుంటిమి కాని యిందువల్ల రాష్ట్రములకు కొలసినదానిలో కొంతభాగము కూడ రానట్లు కనబడెను. సమష్టిబాధ్యత నందరు అంగీకరింపకపోయిరి.

### జూలై సభ

వెంటనే గైకొనదగిన చర్యలను నిర్ణయించుటకు జూలైలో సభ నొకదానిని సమావేశపరిచితిమి. ఆసభ స్వేచ్ఛా వాణిజ్యమునకు ప్రతికూలముగా నుండెను. పూర్వపద్ధతికి మరలవలెనని సభవారు సలహా నొసంగిరి. సభవారి సలహాను ఇండియా ప్రభుత్వమువారు అంగీకరించిరి. రవాణా యిబ్బందులను తొలగించుటకుగాను ఆహారశాఖ సభ్యుడును, రవాణాశాఖ సభ్యుడును లాహోరు వెళ్లిరి. కాని అప్పుడే దామోదర నది వరదలు చుట్టుముట్టి రవ్వే లైను తెగి రవాణాకు ఆటంకము కలిగెను. నావలలో యొక్కువ ధాన్యము పంపబ్రయత్నించితిమి. రెండు నావలలో ధాన్యము నెక్కించిరిగూడను. కాని ఇంజను చెడిపోవుటవల్ల పడవలు వెళ్ల వీలుకాకపోయెను. వీలైనంతమందు నావలలో సప్లయిలు పంపుటకు యేర్పాట్లు చేయుచున్నాము.

వీలైనదంతయు మేము చేసితిమి కాని మేము చేయగలదానికి కొన్ని పరిమితులు కలవు. ఈ పరిమితుల నతిక్రమించి చేయజాలము. ఒక వేళ చేయగలిగినను ఒక్కరోజులో చేయుట సాధ్యము కాదు. రాష్ట్రములలో కలిగింపబడు ఆటంకములవిషయమై సంగతులు తెలియుటకు కొంతకాలము పట్టును. సంగతులు తెలిసినమీదట ప్రతిక్రియలు కనుగొనవలసియుండును. రాష్ట్రీయాధికారులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసియుండును. తరువాత పరల ధాన్యము రవాణా చేయవలసియుండును.

లోటు రాష్ట్రములకు యొక్కువసప్లయి లందునట్లుచేయుటకు ప్రస్తుత సమయమున మేము సర్వప్రయత్నములు గావించుచున్నాము. ప్రస్తుతయిబ్బందులు తొలగగానే అవసరమైన యితరచర్యలను గైకొనదలచుచున్నాము. ఆహారసమస్య విషయమై ఇండియా ప్రభుత్వమువారు బాధ్యత వహింపవలసినచో, మా నిర్ణయములను వెంటనే అమలుపరుచుటకు తగిన యేర్పాట్లుచేయుటవసరము. ప్రస్తుత యిబ్బందులు తొలగువరకు ఈ యేర్పాట్ల విషయమై నిర్ణయము చేయ వీలు లేదు.

ధాన్యము చాలా తక్కువపడునని యే రాష్ట్రమూ, లోటురాష్ట్రములుగాని మిగులు రాష్ట్రములుగాని ఊహించి యుండలేదు. ముందిట్టి దుస్థితి యేర్పడునని ఊహింపని రాష్ట్రము ఒక్క బెంగాలుమాత్రమే కాదు.

### బియ్యం ఎగుమతులు

ధాన్యపు కొరతకు కారణము ఎగుమతులు లేకపోవుట విమర్శకు ప్రత్యుత్తర మొసంగుచు హాస్కు గారిట్లు చెప్పిరి:—

సింహళంతో సహా జనవరినుండి జూలై వరకు బియ్యము గోధుమలు కలిసి 85 వేల టన్నులు ఎగుమతి యయ్యెను. బియ్యం ఎగుమతులు నిషేధింపబడుటచే భారతదేశావసరములు తీరినమీదట మిగులున్న లేక యితరధాన్యములను యెగుమతి చేయ ప్రభుత్వంవారు సంకల్పించుట లేదు. భారతదేశపౌరులకు అవసరమగు మేరకు ధాన్యముతో ఎగుమతి చేసెదము.

### సైనికులకు కొనుగోళ్లు

20 లక్షల సైనికుల నిమిత్తమై జనవరి నుండి జూలై వరకు 2,79,000 టన్నుల నోనుములు బియ్యము కొనిరి.

(4 వ పేజీ చూడుడు)

# గాంధిజీ విడుదల గురించి వైస్రాయ్‌కు హెచ్చరిక

కాశీ, ఆగస్టు 9:—

స్వాతంత్ర్యసమరము స్వాతంత్ర్యవిధానాలతోడనే జరుగవలెను. అందుకు ప్రథమ కర్తవ్యము గాంధిమహాత్ముని విడుదల ఈ యవకాశమును విడువరాదు.

ఆనాడు కాశీ హిందూ విశ్వవిద్యాలయములో నిన్న 8 వ తేదీ ఆదివారము నాడు వైస్రాయ్‌లకు సర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు దేశంలో ప్రస్తుతం యేర్పడిన రాజకీయ స్థితినిగురించి చెప్పారు.

1942 ఆగస్టునెల 9 వ తేదీని బొంబాయిలో భారతకాంగ్రెసుసంఘసభ్యులనందరినిన్నీ గాంధిమహాత్మునినిన్నీ అరెస్టుచేశారు. రేపు ఆగస్టు 9 వ తేదీయగుటచే నాయకుల అరెస్టువిషయమును మనము తలపెట్టుటసహజమే. దేశంలో యేర్పడ్డరాజకీయ అవస్థంభనం స్థిరంగానేవుంది. డిక్రీలు ఆర్డినెన్సులు మొదలైనవాటిమీద ఆధారపడి ప్రభుత్వకార్యనిర్వాహకవర్గమువారే దేశమును పరిపాలిస్తున్నారు. దేశంలో అనేకకోట్లమంది ప్రజలకు స్త్రీలకున్ను పురుషులకున్ను కూడా అవిశ్వాసమున్ను దుఃఖద్వేషాదులున్ను చాలా అధికమయినాయి. ఇది కేవలము అసహజమైనస్థితియే గనుక దేశంలో శాంతి యేర్పడుటకున్ను బ్రిటిషువారికి చెడ్డపేరు రాకుండా వుండుటకున్ను సాధ్యమైనంత త్వరలోనే యీ దుస్థితిని పూర్తిగా అంతరింపజేయవలెను.

ఈనెల 2-వ తేదీ సోమవారము నాడు రాజప్రతినిధి ఇచ్చినవుపన్యాసము పల్లవారిలో రాజనీతిజ్ఞత దూరదృష్టియిని రెండున్నుకూడా పూర్తిగా విఫలమయినట్లు స్పష్టంగానే తేలింది. బ్రిటనుప్రభుత్వమువారు చేసిన సూచనల నన్నిటిని భారతనాయకులు తిరస్కరించారు. వీటిని తక్షణమే తిరస్కరించగలిగిన యీనాయకుల అనుచనలకు ప్రత్యామ్నాయంగా మరెట్టి పరిష్కారపద్ధతిని సూచించియుండలేదు అని రాజప్రతినిధి చెప్పాడు. ఇటువంటి ఆక్షేపణలు, వీటికి సమాధానాలు, యిటువంటి నూటిపోటిమాటలు వీటికి జవాబులు మనకు కొత్తగావు. వీటికి ప్రత్యుత్తరమియ్యడానికి అవకాశంకూడా వుండదు వీటివల్ల యెవరికిన్నీ లేశమైనా నమ్మకంకలగదు. ఎట్టిఫలితమున్నుకూడా కలుగదు. అందరున్ను వినమ్రభావముతో హానికరమైన ఈ చక్రవ్యూహమును భేదించుకొని పోవలెను అన్నిపక్షములవారివల్లనుకూడా గొప్పగొప్ప పొరబాటులు చాలా జరిగాయి. ప్రస్తుతస్థితి వెంటనే తొలగకపోయినచో కలిగే గొప్ప ప్రమాదమును భావిస్తితివిషయములో తమునుగల బాధ్యతను సరిగా గుర్తించి ఒక వొకపద్ధతిని మాత్రమే యేర్పరచవలెను. అది అన్నిమతములవారికిన్ని, అన్నిజాతులవారికిన్ని, అన్నిభాషలవారికిని కూడ సంతృప్తికరంగా వుండవలెను. దానివల్ల ప్రజలలో స్థిరమైన యేకీభావం కలగవలెను. త్వరలోనే భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం లభించవలెను.

### అహింసయను - సత్యమును

గాంధీజీదృష్టిలో అహింసాసత్యమూ యిని రెండున్ను మొదటిమెట్టులోనివి అనగా యిని ముఖ్యతమములు. భారతదేశస్వరాజ్యము. రెండవ మెట్టులోనిది అనగా ముఖ్యతరము. ప్రజలు దౌర్జన్యపద్ధతి నవలంబించవలెనన్న వుద్దేశము తనకెన్నడున్ను కలుగలేదు. ఆలాగు తానెన్నడున్ను బోధించియుండలేదు. ప్రజలు తనబోధనలకు విపరీతార్థమును కల్పించినయడలను తన అనుచరులు కానివారు తన అనుచరులని చెప్పుకొంటూ దౌర్జన్యకార్యములను చేసినయడలను వారుచేసిన అకార్యములకు పూర్తియైన పరిహారమును కలిగించుటకు తానే ముట్టమొదట సిద్ధంగా వుంటాడు. భారతీయుల ఆత్మలు నశించినప్పుడు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించడంవల్ల భారతీయులకు లేశమైనా లాభం కలుగదు. అనే అర్థంగల వాక్యాలు యీ మధ్య గాంధీజీ రాజప్రతినిధికి వ్రాసిన వుత్తరంలో కూడా వున్నాయి.

### గాంధిని వదలవలెను

స్వాతంత్ర్య సమరమును జరుపగోరేవారు స్వాతంత్ర్యపద్ధతులను మాత్రమే అవలంబించవలెను. గాంధీజీని వెంటనే వదలివేయవలెను. ఇది ప్రథమ కర్తవ్యమని అందరు కూడా సుకుమారపూర్వకంగా కోరుతున్నారు. ఇప్పుడు అపూర్వమైన చక్కని గొప్ప అవకాశం కలిగింది. దీనిని కూడా జారవిడిచిన యెడలను యిప్పుడు దేశాన్నుద్దేశించి పిప్పి చేస్తున్న విరోధిభావాలు యీ బాగా స్థిరం వుండే యెడలను స్నేహభావంతో స్థిరమైన సమాధానం కుదురుతుంటున్న ఆశే పూర్తిగా అంతరించి పోవడం నిశ్చయం.

# బ్రిటిషు సామ్రాజ్య భవిష్యత్తు

## ఎమెరీ ఉపన్యాసం

యార్కు, ఆగస్టు 8:—

బ్రిటిషు సామ్రాజ్య సమస్యలగూర్చి ఉపాధ్యాయులకు శిక్షణమొసగే సంస్థయొక్క ప్రారంభోపన్యాసమును గావించుచు భారతమంత్రి ఎమెరీగారిట్లు నుడివిరి:

యుద్ధానంతరం స్వతంత్ర ఐక్యభారతవర్షాన్ని సాధించగలమా యనేదానిపై మన విధానమంతయు ఆధారపడియున్నది. మనందు సఫలులమైనను విఫలులమైనను యిదియే మనకు గడ్డుపరీక్ష. భారతదేశం శాంతిని పొంది సామ్రాజ్య కూటములో అర్హతయైన స్థానాన్నిబడసి తన ఉన్నతి స్థానానికి అనుగుణమైన అంతస్తును అందుకోవాలని మనయభిలాష. బ్రిటిషు కామన్వెల్తులో అన్నిజాతులవారు అన్నిరంగులవారు సోదరులవలె నుండుటకు వీలుద్దునని మనము నిరూపించినచో మన దేశానికి ప్రపంచానికి శాంతియుండును.

### ఫెడరలు యూనియను

సామ్రాజ్యంలోచేరిన దేశాలు ఒక సమూహ్యగా అయియుండినయెడల యుద్ధయత్నములు మరింతబాగా సాగియుండునను వాదనను ఒప్పుకొను. ఏలనగా యుద్ధము జరిగేచోటుకు దూరముగానుండే దేశాలు యుద్ధప్రయత్న విషయమై తాత్సారం చేయుటకు అవకాశము యుండియుండును. అమెరికా దేశాల సమాఖ్యయందు యిట్టికష్టమే ఏర్పడినది.

అన్నిదేశాలలో ఆర్థికసాంఘిక విషయాలలోకూడా జాతీయ భావము ఏర్పడియున్నందున ఫెడరలు విధానము సాధ్యంకాకున్నది. ఏవో కొన్ని రాజకీయ తంత్రాలను అభిమానిస్తూ కొన్నిదేశాలు ఐక్యతతో మెలగుపద్ధతియు, సైద్ధాంతికసిద్ధాంతములనుపరించి కొన్నిదేశాలు మూడవవర్గపద్ధతించుకొని పరస్పరసహకారముతో మెలగుటకు ప్రయత్నించవచ్చును. అట్టిప్రయత్నమునే మనశత్రువులిప్పుడు తలపెట్టియున్నారు. కాని ఒకదేశం మరొకదేశంమీద అధికారం చెలాయించ పూనినట్లయితే యిట్టి సమాఖ్య భగ్నమైపోవును. స్వతంత్రదేశాలుగా సమానహక్కులుంటేనేగాని అట్టిసమాఖ్యలు ఫలప్రదము కాజాలవు. అమెరికాలోను రష్యాలోను యుండేవిధానమే క్రమాభివృద్ధిపొందిన పద్ధతిగా నాకు దోచుచున్నది. బ్రిటిషుసామ్రాజ్యము ట్రస్టీభావమును మానుకొంటూ సామ్రాజ్యంలోని దేశాలు సమానహక్కులుగల భాగాలుగా అనుకొనే భావము రావలెను.

# 'సిసిలీ యుద్ధం ముగిసినట్టే'

లండను, ఆగస్టు 9:—

అష్టమసేన వెనుకనున్న రాయిటర్సు విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

సిసిలీయుద్ధం మనకు అనుకూలంగా ముగిసినట్లే. ఇప్పుడు ఎవరు ముందు నడువగలరు అనే దే ముఖ్య ప్రశ్న అని అష్టమసేన ఉద్యోగి ఒకడు చెప్పాడు. అన్నిపైపులనుంచి మిత్రపురోగమనం సాగుతోంది. పదిరోజులక్రితం జర్మనుల ఉపసంహరణ ప్రారంభమైంది ఇప్పుడది శీఘ్రగతిని పొందింది. సిసిలీలోని జర్మనులగతి అధోగతేనని వాళ్లకోజాలు దగ్గరబడ్డాయనీ మాంట్గొమరీ చెప్పినట్లు ఆల్జీర్సు రేడియో ఉల్లేఖించింది.

### యానిరెలీ పతనవివరాలు

సిసిలీ తూర్పున ఉన్న యానిరెలీని పట్టుకోటంతో యెన్నీనాకు మిత్రసేనలు మెసినాకు 45మైళ్లు మెసినా జలసంధికి 25మైళ్లు దూరానికివచ్చినవి. మిలాజోరేవుకు పశ్చిమంగా కాప్ ప్రాంపెలో కాప్ అగాటాలు 30-40 మైళ్లమందాన ఉన్నవి. ఎట్నాపర్వతప్రాంతాన మూడువంతులు మిత్రసేనలు చుట్టివేయుచున్నవి.

### భీకర విమానదాడులు

మెస్సీనా ప్రాంతాల శత్రుసేనలపైనా, రవాణాదారులపైనా, మిత్రవిమానాలు తుదాడులను తీవ్రతరంగానే ఉంచాయి. సిసిలీలోని ఈతూర్పుభాగాన ఇటలీ భూభాగానుకూడా బాంబులువేసినవి. శత్రువాకలు, సేతువు, రైల్వేస్టేషనులు వారిలక్ష్యమైనవి. మెస్సీనాకు దక్షిణంగా అగ్రనద్దమీద మిత్రవిమానాలు 8 గంటలసేపు బాంబులువేసినవి.

ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయము నుంచి నేడు వెలువడిన ప్రకటన:—

8 వ సేన సిసిలీ తూర్పుతీరాన క్రమంగా ముందుకు పోతోంది. ఆసిరిలే, పన్మారియా డిలికోలను పట్టుకుంది. ఉత్తరతీరాన శత్రుసేనల పృష్ఠభాగాన 7 వ సేన దిగి, వారిని తమి 800 మందిని ఖైదీలుగా పట్టుకుంది. కాన్ ప్రాబెల్లో, కాన్ అగాటాలు పట్టుకొనబడెను. అడ్రానోనుంచి బ్రాట్ వరకూ తోసుకుపోతూ ఇంకోసేనను కలుసుకోవటానికి మిత్రసేనలు పైకి పోతున్నాయ్.

### ఆల్జీర్సు రేడియో కథనం

"బ్రాంటెను పట్టుకొన్న అష్టమసేన రెండాజోకు ఆరుమైళ్లలో ఉంది. ఆ పట్టణపై తీవ్రంగా బాంబులవర్షం కురుస్తోంది. మాంట్గొమరీసేనానిసేన మెస్సీనాకు దక్షిణంగా 80 మైళ్ల దూరానమాత్రమే ఉంది. మిత్రయుద్ధనావలు అనవరతంగా ట్రాత్మినా తీరాన్ని కొడుతున్నాయ్.

### మిత్ర పురోగమనం

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు. శత్రుసేన 50 మైళ్లలోపున కట్టువపోతోంది. విమానదాడికి ఆలవాలమైంది. ట్రాయినాకు తూర్పున జర్మను ప్రతిఘటన భీకరరూపాన్ని దాల్చింది. రెండాజోకుహోయే రోడ్డు ఎట్నాశిఖరానికి మధ్యన ఉన్న సేనను అంతవరకు కిందికి అంతవరకు తప్పించుకుందామని జర్మనులు సంతతర్పిషి చేస్తున్నారు. జర్మను సేనలింకా భగ్నమైన సూచనలుగాని, ఇంకోరణాన శీఘ్రగతిని నిశ్శబ్దంగా యత్నంగాని కన్పించుటలేదు.

# జర్మను సేనలు ఇటలీ ఖాళీ చేయుపరతులు

## ఇటలీ జర్మనీ సంభాషణలు

లండను, ఆగస్టు 9:—

మిత్రసేనలు ప్రవేశించి ఇటలీని తమ యుద్ధావసరములకు వాడుకొనకుండ నివారించుటకు ఇటలీప్రభుత్వము వాగ్దానము చేసినచో, దక్షిణఇటలీనుండియు ఇటలీ కేంద్రభాగమునుండియు జర్మను సేనలు తొలగిపోవునని జర్మనీ వాగ్దానము చేసినట్లు స్వీడనుపత్రికకు తెలియవచ్చెను. జర్మనుసేనల ఉపసంహరణమును గురించియు, బాల్కనులనుండి ప్రాన్సునుండి ఇటాలియను సేనల ఉపసంహరణమును గురించియు జర్మనీనుండి ఇటాలియను కార్మికుల ఉపసంహారణమును గురించియు ఇటలీ ప్రభుత్వంతో జర్మను ప్రతినిధుల సంఘము మాట్లాడుచున్నట్లు కూడ ఈ పత్రికకు వార్త వచ్చెను.

### బ్రిటకు అమెరికా సంభాషణలు

ఇటలీవిషయమై బ్రిటిషు రాయబారియను హాలిఫాక్సుప్రభువు అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులను రూజ్వెల్టుగారితో మాట్లాడిరి.

బదాగ్లియోప్రభుత్వము పడిపోయిన, ఎవరివరకు అధికారము స్వీకరించవలెనో ఇటలీలో ప్రజాస్వామిక పక్షములవారు కొలతనుంచి తి రూ గు గా నుండుకొని కూర్చున్నారని కొన్నివార్తలలో కలదు.

# కాంగ్రెసుతో రాజీపడుడని లండన్‌సభలో తీర్మానం

లండను, ఆగస్టు 9:—

భారతీయనాయకులతో మళ్లీ రాయబారాలు ప్రారంభించి ఇండియాలో యిప్పటి అసందిగ్ధమైన వాతావరణమును మార్చుటకు సర్వప్రయత్నములు చేయవలెను.

## హిట్లరు పదచ్యుతి వదంతులు

### నమ్మదగినవిశ్వాసనిస్సారాలు — హాలిఫాక్సు హెచ్చరిక

వాషింగుటను, ఆగస్టు 9:—

"హిట్లరు, నాజీపార్టీ ప్రభుత్వము తొలగి జర్మనీలో సైనికాధికారులప్రభుత్వ మేర్పడి మిత్రమండలితో సంధిచేసికొనునని నిన్న బయలుపడినవార్తలు అంతగా నమ్మదగినవి కావు. ఒకవేళ అవి సత్యమైనను వాటికి అంతప్రాముఖ్యమొసగను." అని అమెరికా సంయుక్తరాష్ట్రములలో బ్రిటిషురాయబారియగు హాలిఫాక్సుప్రభువు అభిప్రాయము తెలిపెను.

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రచురణ శాఖాధికారియగు ఎల్మర్ డేవిసుగారును ఈ వార్తలకు నికరమైన ఆధార మున్నట్లు చెప్పుటకు వీలులే దనిరి.

## యూరోపులో మరొక పోట యుద్ధము

### అమెరికా ప్రచురణ శాఖాధికారి ప్రకటన

వాషింగ్టను, ఆగస్టు 9:—

అమెరికా సంయుక్త రాష్ట్రముల యుద్ధ ప్రచురణ కార్యాలయమునకు డైరెక్టరగు ఎల్మరు డేవిస్ గారు పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుచు, పశ్చిమ యూరోపుపై దండయాత్ర ప్రారంభ మగునని చెప్పిరి. యుద్ధం జరుగుచున్న సిసిలీ మొదలగు మధ్యధరాప్రాంతాలను రెండవరంగంగాను, యుద్ధము జరుగబోవు పశ్చిమయూరోపు భాగమును మూడవ రంగంగాను వారు పరిగణించుచున్నారు. ఇందుకు సంబంధించిన వివరములను వారు తెలుపలేదు. [illegible] ఎప్పుడు ప్రారంభమగునో వారు లేదీ చెప్పలేదు.

## ఇటలీకి జర్మనీసహాయం

### స్పెయిన్ పత్రికప్రకటన

జర్మనీ చేయగల అత్యధిక సైనికసహాయంతో ఇటలీ, మిత్రమండలితో యుద్ధము సాగించునని జర్మనీ త్వరలో ఒక ప్రకటన గావింపగలదని స్పెయిను దేశపు పత్రికకు బర్లినునిలేఖరి వ్రాసెను.

### యుద్ధం ఈయేడు ముగియదు

కొన్ని అనుకూల సంభవములను బట్టి యుద్ధ మీఏడుముగియునని కొంద రనుచున్నారు. ఇది కేవలము వెర్టిష్టిహా అని అమెరికా సంయుక్త రాష్ట్రాల వాణిజ్యశాఖామాత్యులగు వాల్సుగారు విమర్శించిరి.

### కాంగ్రెసువారి అరెస్టు

కాంగ్రెసునాయకులఅరెస్టు వార్షికదినము సందర్భమున ఇండియాలీగు ఏర్పాటుచేసిన బహిరంగసభలో నిన్నరాత్రి పార్లమెంటు కార్మికసభ్యుడు రెజినాల్డు సొరెన్సెన్ గారు మాట్లాడిరి.

కాంగ్రెసునాయకులను నిర్బంధమునుండి వదలి శాశ్వతికజాతీయప్రభుత్వం స్థాపించటానికి వారితో మాటలు సాగించాలనియు, వైస్రాయిగారు ఇండియాకార్యదర్శి అవలంబిస్తున్న వైఖరి ఏమాత్రం మంచిదికాదనియు, కొత్త వైస్రాయి వేసలు ప్రభువు భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనను తొలగించుటకు పూనుకోవలెననియు కోరుతూ సభలో ఒక తీర్మానం ఆమోదింపబడెను. ఫాసిస్టు ప్రతికూల రసు రాజకీయ నిర్బంధితులను వదలి భారతీయ సమస్యల గూర్చి భారతీయ నాయకులతో సంభాషణలు జరుపుటకు వేవెలు ప్రభువు వెంటనే సౌకర్యములు కలుగజేయాలని జాన్ హార్నరుగారు నుడివిరి.

### ఈఅసందిగ్ధావస్థ విసుగుపుట్టిస్తున్నది

గ్లాస్గో, ఆగస్టు 9:—

కాంగ్రెసునాయకుల అరెస్టు వార్షికదినముగూర్చి విమర్శిస్తూ గ్లాస్గో హెరాల్డుపత్రిక యీవారి సంపాదకీయంలో యిట్లు అభిప్రాయం తెలిపెను.

ఇండియాలో యుద్ధసహాయోపనులు జరుగవలసిన అవసరము అట్లుండగా భారతదేశమున యిప్పటిస్థితిని చింతించవలసిన కారణము కలదు. దీర్ఘకాలముగానుండే ఈ అసందిగ్ధావస్థ దేశమున అందరికి విసుగుపుట్టిస్తున్నది. న్యూఢిల్లీలో ప్రధానాధికారిని మార్చుచున్నందున బ్రిటిషుప్రభుత్వమువారు తమంతట తాము భారతీయనాయకులతో మళ్లీ రాయబారాలు జరిపి అవస్థంభన తొలగించుటకుకూడా యత్నించిన బాగుండును. కాసనోల్లంఘనము నామకు అంతమొందాలని ఇండియా ప్రభుత్వం పరరుగా దెలుపుట న్యాయమే అయియున్నను నెహ్రూ మున్నగు కాంగ్రెసు నాయకులను వదిలి వారితో సామరస్యంతో రాయబారాలు ప్రారంభించుటకు ఏదోవిధముగా యత్నించుట అవసరమనక తప్పదు. ఇండియా రాజకీయపరిస్థితి నేడు క్లిష్టముగానే యున్నది. అయినను హిందూ ముస్లిం తగాదాలు ఉభయులు పరిష్కరించుకొనకయుండుట ఆశ్చర్యముగా నున్నది.

## యుగోస్లావు మంత్రులలో కలతలు

లండను, ఆగస్టు 9:—

లండనులోనున్న యుగోస్లేవియా మంత్రివర్గంలో కలతలు పొడమినవి. మంత్రులలో కొందరు సర్బులు కొందరు క్రోటులు ఈ ఇరువురికి మధ్య ఏర్పడిన కలహములను పద్దుటకుగాను లండనులోనున్న యుగోస్లేవియా మంత్రి వర్గంలో కలతలు పొడమినవని. మంత్రులలో కొందరు సర్బులు కొందరు క్రోటులు ఈ ఇరువురికి మధ్య ఏర్పడిన కలహములను పద్దుటకుగాను లండనులోనున్న యుగోస్లేవియా రాజు పీటరుగారు ఇరుపక్షముల ప్రతినిధులను కలిపి సమావేశపరచిరి. సర్బుల పార్టీ ప్రత్యేకంగా కూడి చేయగల నిర్ణయముపై సర్వము ఆధారపడియుండును.

సీసా 1 కి 1 రూపాయి.

## నోటీసు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 85 of 1943
వాది:-రామడుగు నారాయణశెట్టి.
ప్రతివాదులు:—(1) సయ్యద్ ఇమాం సాహెబు, (2) జండామసీద్ సాబ్‌జ్జ సాహెబు, (3) జండామసీద్ హైదర్ సాహెబు, (4) జండామసీద్ అమీర్‌జాన్ సాహెబు, (5) జండామసీద్ ఖాదర్ సాహెబు, (6) జండామసీద్ అబాస్ బీ.

పై నెంబరు దావాలోని పలమనేరి పుంజ సర్వే నెంబర్లు 347-3 ఏకర్లు, 90 సెంట్లు 349,1 ఏకరు 62 సెంట్లును, ఇందుకు సంబంధించిన ఇతర సొత్తులనున్ను స్వాధీనపరచుకొనుటకును, ఖర్చులను రాబట్టుటకున్ను పై వాది మీపై దావాచేసి యున్నందున సదరు దావా 4-9-43 తేదీన విచారణకు వాయిదా వేయబడి యున్నది. ఆ దినము మీరు హాజరు కానంతట మీ పరోక్షములో తీర్పు కాబడునని తెలియ చేయడమైనది.

చిత్తూరు 9-8-43 } కె. సి. శ్రీ రామాచారి, వాది వకీలు.

## రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

## మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యతోలంగా తయారు చేయబడిన మాజిక్ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. ఆపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ పీడ పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించ గలుగుతారు. వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షే. వెల రు 1-15-0 లు పోస్టేజి వేరు. గుణంలేదని బుజాపు చేస్తే వెల వాపసు. 2 (2-80)

SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M.) LAHORE

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

## కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవమనుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకు వేలరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (తయా) కణుపు, తూ॥గో॥

చిహ్నము—శరీరాంతర్భాగాలకై, నేత్రములకై, గనిలవిరోధియైన కోకుమారి (రిజిస్టర్డు) గ్యారంటీగా, వారికేకుండా, యథాప్రకారంగా ఋతుప్రవాహమును చేకార్చును. వంతోపనిరోధానికిగూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొంతి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-. వి.పి.అ. 12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge. Calcutta.

## పిఎస్‌జి. కేక్ మిల్సు



అమర్చుకొని రసమంతా పిండుకొనుడు

(పిఎస్‌జి) కేక్ మిల్సు దృఢముగా నిర్మింపబడినవి. అవి అమోఘముగా పనిచేయును.

పశువులతోగాని, బెల్టుతో గాని మిల్లును నడిపించ వచ్చును.

వివరములకు వ్రాసికొనుడు:—
పి.ఎస్.జి. అండ్ సన్సు ఛారిటి యిండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్
నీలమేడు — కోయంబత్తూరు

## నవామేహం, మేహ పొడలకు

పాలసుగంధిలేహ్యం

నవామేహము, మేహ పొడలు, మచ్చిలు, బలహీనతలు, స్త్రీలకు శ్వేతములు వాటికి ఘనమైయుండి పనిచేయును.
20 మాత్రల పెట్టె రు 1 12-0. వి. పి. రు 0-9-0.
టి. శ్రీ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదమందులు, పెరియార్, కృష్ణాజిల్లా.

## గంటలవంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ దశమి
1943 సం॥ ఆగస్టు 11 బుధవారం
బు॥ దమ 1-51 జ్యేష్ఠ రా 11-44. శేష వర్జ్యం ఉ 7-34 కు.
శు॥ ఏకాదశి ఆగస్టు 12 గురువారం
గు॥ దమ 11-59 మూల రా 10-39 వర్జ్యం ఉ 7-19 ల 8-50 కు.

## ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ నవమి
మంగళవారము

## ప్రజలకుతిండి-ప్రభుత్వం

ఆహారసమస్యను గురించి భారత శాసనసభలో చర్చను ప్రారంభిస్తూ ప్రభుత్వ సభ్యుడగు సర్ అజిజుల్ హక్కుగారు తమ కేంద్రప్రభుత్వమును దెప్పి, ఇతరుల నందరనూ నిందించి వరుస పెట్టిరి. తిండిలేక ప్రజలు మలమల మాడుచున్నా, దాచి యుంచుకున్న సరకుల బయట పెట్టుట లేదని, వర్తకులను వీరు నిరసించిరి. అట్టి వర్తకులపై చర్య తీసుకొనే విషయములో ప్రజలు తమకు సహకారముచేయుటకు లేదని ఆక్షేపించిరి. పొరుగు రాష్ట్రము లందలి సోదరులు నిరాహారులై అలమటిస్తుంటే, అదనముగా వున్న సరకు నైన ఎగుమతిచే యనిచ్చుట లేదని రాష్ట్రీయ ప్రభుత్వాలను నిందించిరి. ఇట్టి ప్రాంతిక స్వార్థపరత్వముతో నిండియున్న దేశానికి "ఫెడరలు రాష్ట్రము" బాత్తుయేమిటట్టిని గూడా ఎత్తిచూపించిరి. బెంగాలు విషయంలో నేటిదుస్థితి ఫజుల్ హక్కు ప్రభుత్వపు ఉదాసీనతయే కారణముగాని, తమలోపంగాదనిరి ఒక టేమిటి, నేటి రసాభాసకు భారత ప్రభుత్వం తప్ప, ఇతరు లందరూ కారణము భావమే వారి ప్రసంగంలో ఆసాంతం కనిపిస్తుంది.

ఈ యారోపణలలో బెంగాలుకు సంబంధించి నంతవరకు నేటిదుస్థితికి ఫజుల్ హక్కు మాత్రివర్గపు ఉపేక్ష మాత్రం కారణంకాదనీ, భారత ప్రభుత్వంవారి యుత్తరువుల క్రింద బెంగాలులో సమలు జరుపబడిన యుద్ధవిధాన చర్యలూ, ప్రభుత్వం వారు ప్రజలనుండి తీసుకొనిన ధాన్యమును స్థానికావశ్యకతలను గమనించకుండా భారత ప్రభుత్వంవారు విదేశాల కెగుమతి చేయించుట చేతనే ఇట్టిస్థితి సంభవించిన దనీ సర్ అబ్దుల్ హకీం గజ్నవీగారు నిరూపించారు. దేశమున ఆహార ధాన్యముల స్థితి క్లిష్టముగ నున్న విషయము గతఫిబ్రవరిమాసమునకే దెలిసినప్పటికిని గూడ, విదేశములకు ఎగుమతులను మొన్న మొన్నటి వరకును నిషేధింపలేదను విషయమును, ప్రభుత్వ సభ్యుడు తానుగనే అంగీకరించెను. అట్టిచో, నీ క్లిష్టస్థితి కేంద్రము ప్రభుత్వ రాష్ట్రీయ ప్రభుత్వముల నిందించుట అర్థరహితముగా దా? కేంద్ర ప్రభుత్వము దలపెట్టిన "డి కంట్రోలు" పద్ధతిని ప్రతిఘటించిన రాష్ట్రీయ ప్రభుత్వములగురించి, సం॥ అజీజుల్ గారి విమర్శల గాంచినచో రాష్ట్రీయ ప్రభుత్వముల చిక్కులను ఆకళింపుచేసికొనుటకు గమనించి నటులగును. [illegible] తోముగిసిన మూడు నెలలలో అధికోత్పత్తి గల రాష్ట్రములనుండి 14½ లక్షల టన్నుల సరకు వచ్చునని యు, దీనిని లోటు ప్రాంతములకు పంచిపెట్టవచ్చునని యు ప్రభుత్వమువారు మొదట అంచనా వేసుకొనిరని యు, అందులో 5.7 లక్షల కంటె యెక్కువ సరకును తమకు అందజేయలేదని యు హక్కుగారు ఆక్షేపించిరి. ఈ లెక్కలను ఎవరును కాదనరు. కాని పూర్తి సరకును పంపకపోవుటకు కారణ మేమి? నష్టపోయుటకు రాష్ట్రీయ ప్రభుత్వపు అయిష్టతయా లేక, తగినంత సరకులేకపోవుటయా అను విషయమును ప్రభుత్వమువా రాలోచించిరా? ఈ సంవత్సరము వరి ధాన్యము మొదలగు ఆహారపదార్థముల పంట అనుకొనినదానికంటె చాల తగ్గినవని అధికారులేగదా దెలుపుచున్నారు. అట్టిస్థితిలో స్థానిక ప్రజలకే తగినంతసరకు లేనపుడు రాష్ట్రీయప్రభుత్వములు యెటులెగుమతి చేయగలవు. ఎగుమతి చేసినచో ఇపుడు లోటురాష్ట్రములు పడుచున్న చిక్కులనే ఉత్పత్తి రాష్ట్రములుగూడ అనుభవింపవలసి రాదా!

అటులగాక, తగినంత ఉత్పత్తి యుండి, అధికలాభముల ఆశచేగాని మరే కారణముచేగాని, వర్తకులు సరకును బయటపెట్టక పోవుటచే తమకు సరకు నరఫరా కాలేదని హక్కుగారి అభిప్రాయమా? అట్లగునెడల తమంత దాముగనే సదరు సరకును స్వాధీనపరచుకొనుటకు, కేంద్రప్రభుత్వము ఇదివరకే అధికారముల కల్పించుకొనియున్నది గదా! నిజముగ నీవర్తకుల వద్ద, నంత సరకున్నదని అధికారులు నమ్ముచో, దానిని స్వాధీనపరచుకొని ప్రజల కష్టముల బాపుట కధికారు లేల వెనుకాడవలెను. అవసరమైనపుడు బలాత్కారపద్ధతుల ననుసరించుట అధికారవర్గమునకు కొత్తగాదు గదా? అందుచే, ఇట్టిసాకులు తెరమరుగున, ప్రభుత్వము, ప్రజలకావలసిన ఆహార పదార్థములను సమకూర్చువిషయమున తమ ఉపేక్షను, అసమర్థతను కప్పి పుచ్చుకొనుచుండి రని ప్రజలు శలంచుట తప్పా.

జరిగినదేదో జరిగినది. కాని ఇకముందు స్థితినిగురించిదైన, అధికారవర్గము తమ బాధ్యతను గుర్తించినటుల అతిదీక్ష మగు ప్రభుత్వ సభ్యుని ప్రసంగమునం దేటి సూచనయు గనుపింపదు. ఈ సంగ్రామము ఇంతతో ముగియు సూచన లెక్కడను లేవు. ఇది మరికొన్ని వత్సరముల వరకైనను సాగవచ్చును. అంతవరకైనను, ప్రజలకు కావలసిన తిండి నంతయు ఈ దేశముననే పండించుకొనవలసి యున్నదిగదా. అందుకుగాను ప్రభుత్వమువా రేదైన కార్యక్రమమును నిశ్చయించుకొనిరా, దానినుండి యెట్టి ఫలితములను ఆశించుచుండిరి. ఈ విషయముల గురించి, ప్రభుత్వసభ్యుడు వివరముల దెలిపియున్నచో, దేశమునందలి అలజడిని తొలగించుటకు కొంతవరకైనను తోడ్పడ గల్గియుండెడివాడు. అతడావిషయమునే దలపెట్టక పోవుట శోచనీయము.

## గాంధిజీ విడుదలకు అమెరికాలో ఆందోళన

వాషింగ్టను, ఆగస్టు 10:—
గాంధిమహాత్ముని నెహ్రూగారిని ఇతర కాంగ్రెసు నాయకుల విడుదలచేయవలెనని కోరుచు కరపత్రములు పంచిపెట్టును ఇండియా కమిటీకి సంబంధించిన 12 మంది అమెరికా సంయుక్తరాష్ట్ర ముఖ్యపట్టణ మగు వాషింగ్టను వీధులలో ప్రదర్శనములు జరిపిరి.

## యుద్ధనిధి

మద్రాసు, ఆగస్టు 10:—
మదురాసు గవర్నరుగారి యుద్ధనిధి 9 వ తేదీ సాయంకాలానికి రూ. 26029814-4-7 సమూలయింది.

రష్యా యుద్ధం:

## కీవు మార్గము పై సోవియటు దృష్టి

### కాకసస్ స్మాలెన్స్కు రంగాలలో యుద్ధము

మాస్కో, ఆగస్టు 9:—
యూక్రేనులో ఖార్కావు నగరమును కశపరచుకొను ప్రయత్నములో పాటు ఇంకను పడమరగల కీవుకుపోవు మార్గములను కశపరచుకొనుటకు గూడ రష్యనులు చాలా గొప్ప ప్రయత్నము చేయుచున్నారు. వీలైనంత త్వరగా పడమరగా పురోగమనము సాగించుట వారి ఉద్దేశ్యము.

### ఖార్కావుకు 16 మైళ్ల దూరం

ఉత్తరదిశనుండి ఖార్కావుకంకుపవచ్చు సోవియటుసేన ఆ నగరమునకు 16 మైళ్ళ దూరంలో నున్నది. డాన్జిక్ షెర్కాసీ మోస్కోయీలను ఆక్రమించినది.

ఆగ్నేయదిశనుండి కూడ ఒక సోవియటు సేన నగరమును సమీపించుచున్నది. కనుక షేడో రేపో నగరము జర్మనుల చెయిపిడి పోవుట నిశ్చయము.

### కీవుమార్గములవైదృష్టి

ఇది ఇట్లుండగా, కీవునకుపోవు రైలు మార్గమును రోడుమార్గమును స్వాధీనము చేసికొనుట రష్యను సంరంభము ఎక్కువగా నున్నది. కీవునగరము యూక్రేనులో నీపరు నది ఒడ్డునగల నగరం. ఖార్కావుకు అవతల 80 మైళ్ల నైరృతిగానున్న పోల్టావామీదుగా కీవుకు ఒక రైలుమార్గము కలదు. ఈ రైలు మార్గము తమ అధీనమునకు తెచ్చుకొనుటకు నిమిత్తం రష్యనులు పోల్టావాను పట్టుకొనుటకు సమకట్టిరి. క్రైవోరసు సమీపమునుండి వర్సక్లాలోయమీదుగా వచ్చి టారసోవ్కాలో విడిసి అక్కడనుండి ఒక రష్యనుసేన పోల్టావంకకు బయలుదేరినది. ఇంకొక రష్యనుసేన బొగోడుఖోల్‌నుండి కూపీవాఖాను చేరుకొని అక్కడినుండి పోల్టావా వంకకు దారితీసినది. ప్రక్కగానున్న కిర్సినోను కూడ పట్టివేసెను.

పోల్టావావలె సుమీకూడ రష్యనులకు చాలా ముఖ్యలక్ష్యముగా నున్నది. పోల్టావామీదుగా కీవుకు ఒక రైలుమార్గము పోవుచున్నట్లు సుమీసమీపమున కుర్స్కునుండి కీవుకు ఒక రైలుమార్గము కలదు. ఈ మార్గము అదుపునం దుంచుకొనుటకు సుమీని హస్తగతము గావించుకొనుట అత్యావశ్యకము. సుమీకు 22, 28 మైళ్ళ దూరమునఆగ్నేయమున గల కాస్నోగ్లీయి జిఘాయిలో వాళ్లను తమ్మకుల్లేమ ఆక్రమణము క్రిందకు తెచ్చు.

### బ్రియాన్స్కు మార్గమున ప్రయాణం

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు తూర్పున 35 మైళ్ల దూరమునన్న ఖాటెలెట్సును ఉత్తరమున ఈశాన్యమున ఆగ్నేయమున సోవియటు సేనలు ముసుకొన్నది. బ్రియాన్స్కుకు 25 మైళ్ల దూరమున తూర్పువగల కారాచేవుపైకి, 10 మైళ్ల వెడల్పుగల ప్రదేశంమీదుగా ముందునడక సాగించుచున్నది. నైరృతి వాయవ్యదిశల నుండి కారాచేవుకు అపాయము బాగా హెచ్చినట్లు చెప్పవచ్చును. బ్రియాన్స్కుకు వెలుపలి రక్షణలలో కారాచేవు చాలా ముఖ్యము. లెబెడా నారిష్కినోఘుఖోవోలను గూడ శత్రురహిత మొనరించినట్లు సోవియటు ప్రకటన యొకటి గించెను.

### ఇతర రంగములు

కాకసస్‌లో క్యూబాను ప్రదేశం లోనిను స్మాలెన్స్కు రంగమున వ్యాస్మాసమీపమున నైరృతిగానున్న టాంకు సమూహములతో రష్యనులు ఘోరయుద్ధము ప్రారంభించిరి. క్యూబానులో సోవియటు విమానములు టాంకులు కొల్లలుగా నున్నవి.

### జర్మను సైనికులకు కొత్త ఉత్తర్వు

"అనవసరముగా ప్రాణములు ధారపోయకద్దు. వెనుకకు తిన్గుటకు మార్గ ముంచుకొని వీలైనంతవరకు మాత్రమే పోరవలెను." అని రష్యాలోని జర్మను సైనికుల కిప్పుడు దుత్తరువులు వచ్చినవి.

## పారిసులో ఫాసిస్టు సైనికదళం పూరేగింపు

జూరికు, ఆగస్టు 10:—
ట్రిబ్యూను జనీవాపత్రికలో వున్న వార్త:—
ఫాసిస్టుసైనికదళమునకు చెందిన 4000 మంది సైనికులు యీవాళ ఫ్రాన్సులో పారిసునగరంలో వీధులవెంట తిరిగారు. పారిసులో ఫాసిస్టుల నాయకులకు జర్మను అధికారులతో యికా సంబంధంవుంది. కాని వీరు ఫాసిస్టు బాడ్జీలను ధరించడం లేదు. పారిసులో స్పేనులు పోలీసుశాఖ వారు ఫాసిస్టులను కాపాడుతున్నారు. పారిసునగరంలోను చుట్టుపట్లను ఫాసిస్టులకు ప్రతికూలురు గావున్న ఇటలీవారినందరిని ముందుజాగ్రతకోసం పారిసులోవున్న జర్మను అధికారులు అరెస్టుచేశారు.

## దేశంలో హర్తాలు-అరెస్టులు

### బొంబాయిలో 63 మంది అరెస్టు

బొంబాయి, ఆగస్టు 9:—
1942 ఆగస్టు 9 వ తేదీన బొంబాయిలో గాంధిమహాత్మునిన్నీ భారతకాంగ్రెసుసంఘ సభ్యులను అరెస్టుచేశారు. ఇది జరిగి నేటికి సరిగా ఒక సంవత్సరమయింది గనుక నేడు వార్షికదినము. ఈ దినము సందర్భమున బొంబాయిలో యీవాళ బ్రద్దున్న 41 మందినిన్నీ యీవాళ సాయంకాలం 22 మందినిన్నీ మొత్తం 63 మందిని పోలీసువారు అరెస్టుచేశారు.

### పూనాలో 80 మంది అరెస్టు

ఈవాళ పూనాలో 80 మందిని అరెస్టుచేశారు. వీరిలో మిక్కిలి హెచ్చుమందిని రైలుస్టేషనులలోనే అరెస్టుచేశారు. ఈవాళ పూనాలో గొప్పపూరేగింపును జరపడానికి నిశ్చయించారు. దీనిలో పాల్గొనేందుకు ఆసాము, బెంగాలు, కేరళము, కర్నాటకము, తమిళనాడు (మదరాసు) పంజాబు మొదలైన అన్నిరాష్ట్రాలనుంచిన్నీ రైలెయినులలో ప్రజలు పూనాకు వస్తున్నారు. వీరందరిని రైలుస్టేషనులలోనే అరెస్టుచేస్తున్నారు. ప్రతి రైలుస్టేషనులోను స్పేనులు పోలీసుదళములను వుంచారు.

### అహమదాబాదులో ఊరేగింపులు

ఈవాళ అహమదాబాదులో అరు పూరేగింపులు బయలుదేరాయి. మిల్లులు మార్కెట్లు, మొదలైనవాటినన్నిటినీ కూడా మూసేశారు. చాలా వీధులలో ప్రజలు పోలీసువారిమీద రాళ్లువిసిరారు. ఒకవీధిలో యిద్దరుపోలీసువారిమీద దాడి కంచల్లారు. వారికి కొద్దిగా దెబ్బలుతగిలింది పోలీసువారు 12 మందిని అరెస్టుచేశారు.

### ఢిల్లీ

ఈవాళ యిద్దరు జాతీయజండాలనుపట్టుకొని గంటస్తంభంవద్దకు రాగానే పోలీసువారు వారిని అరెస్టుచేశారు. నిన్నరాత్రి సబ్జీమండీలోను పహారీగంజిలోను నలుగురిని డి. ర. చట్టం 129వ సెక్షనుక్రింద అరెస్టుచేశారు. ఈవాళ కొన్ని పాఠశాలలలోను కళాశాలలలోను విద్యార్థులసంఖ్య చాలా తక్కువగానే వుంది. చాందినీచౌకులో పూరేగింపులు బయలుదేరాయి. పోలీసువారు 18 మందిని అరెస్టుచేశారు. పోలీసువారు ఈవాళ మధ్యాహ్నం వరకు జర్నలిస్టు యింటిని సోదా చేశారు గాని వారి కేమున్నీ దొరకలేదని తెలిసింది.

### కలకత్తాలో దుకాణాలను తెరవలేదు

ఈవాళ కలకత్తాలో చాలామంది దుకాణాలు ఫర్నులు మొదలైనవాటిని తెరువలేదు.

### బెజవాడ

ఆగస్టు 9:—
ఈవాళ బెజవాడలో చాలామంది దుకాణాలను మూసేశారు.

### డక్కాలో హరటాలు

ఈవాళ డక్కాలోను నారాయణగంజిలోను అసంపూర్ణమైన హరటాలు జరిగింది. హిందువులందరున్ను తమ దుకాణాలను మూసేశారుగాని ముస్లిములు ముయ్యలేదు. నిన్నను పోలీసువారు చాలాయిళ్లను సోదా చేశారు. నలుగురు యువకులను అరెస్టుచేశారు.

### లక్నో

ఈవాళ లక్నోలో చాలామంది దుకాణాలను తెరువలేదు. అన్ని వీధులలోను పోలీసుదళములను కావలి వుంచారు.

### కాశీలో బలవంతంగా దుకాణాలను తెరిపించారు

ఈవాళ కాశీలో చాలామంది తమ దుకాణాలను మూసేశారు. సిటీమేజస్ట్రీటున్న పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటున్న పోలీసుదళంతో యీవాళ మధ్యాహ్నం వచ్చి బలవంతంగా 12 మంది వర్తకులచేత మూయబడిన దుకాణాలను మళ్ళీ తెరిపించారు. మధ్యాహ్నంవరకున్ను అన్నిగుకాణాలున్ను మూయబడేవున్నాయి. కాశీ హిందూవిశ్వవిద్యాలయ భవనాలచుట్టు ఆశ్వికులైన సాయుధ పోలీసుభటులను కావలివుంచారు. ముందుజాగ్రత్తకోసం 12 మందిని అరెస్టుచేశారు. వీరిలో కొందరు స్త్రీలుకూడా వున్నారు.

### మధురలో పికెటింగు

మధురలో తిరుమల నాయకుపేటలో వున్న కోర్టులవద్ద కొందరు యీవాళమధ్యాహ్నం పికెటింగుచేశారు అక్కడ పోలీసువారు ముగ్గురిని అరెస్టుచేశారు.

హోల్సుపార్కు మొదలైన స్థలాలనుండి కొన్ని పూరేగింపులు బయలుదేరాయి. వాటిలోవున్నవారిలో 9 మందిని అరెస్టుచేశారు.

8 వ తేదీని హరటాలు చెయ్యండన్న కరపత్రాలను నిన్నను వకదు పంచిపెట్టాడు. అతనిని అరెస్టుచేశారు. మొత్తం 12 మందిని అరెస్టుచేశారు.

### అమృతసరు

ఈవాళ అమృతసరులోను ముఖ్యమైన వ్యాపారస్థులాలనన్నిటినికూడా మూసేశారు.

### నాగపూరులో 44 మంది అరెస్టు

దేశరక్షణచట్టం 129 వ సెక్షను కింద నాగపూరులో మొత్తం 44 మందిని అరెస్టుచేశారు. వీరిలో 32 మందిని మొన్నను 8 మందిని నిన్నను నలుగురిని యీవాళను అరెస్టుచేశారు.

### మధురలో నల్లగుడ్డబాడ్జీలు

మధురకాలేజీ విద్యార్థులలో మిక్కిలి హెచ్చుమందిన్నీ ఏ. ఆర్. హైస్కూలు విద్యార్థులలో సగంమందిన్నీ యీవాళ కళాశాలకున్ను పాఠశాలకున్ను రాలేదు. అమెరికనుకాలేజీ విద్యార్థులందరున్ను నల్లగుడ్డబాడ్జీలను ధరించారు.

### కటకంలో పౌరసభ

నిన్న సాయంకాలం కటకు పురమందిరంలో ఉత్కళ అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి సరళాదేవిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. చెరసాలలలో వున్న నాయకుల నందరినీ వెంటనే విడలవలెను. అవష్టంభనమును అంతరింపజేయడానికి సెంటరులో జాతీయ ప్రభుత్వము నేర్పరచవలెను. అనే తీర్మానం ఆమోదించబడెను.

### మరుగుదొడ్డిలో బాంబు

సూరతు, ఆగస్టు 10:—
సూరతు రైలుస్టేషను ప్లాటుఫారము దక్షిణపుకొనను వున్న మరుగుదొడ్డిలో నిన్న రాత్రి 9 గంటలకు వకనాటు బాంబు పేలింది. 8 ఆప్తపాసింజరు రైలెయిను ఆహమదాబాదునుంచి అప్పుడే ప్లాటుఫారముల వద్దకు వచ్చి నిలిచింది. ఆ ధ్వని వినబడగానే రైల్వే వుద్యోగులున్ను పోలీసువుద్యోగులున్ను అక్కడికి పరిగెత్తారు. అక్కడ మరివక బాంబు కనపడ్డది. అది పెరికాడు దానిని వెంటనే నీళ్లలో పడేశారు. బాంబు పేలడంవల్ల నష్టమేమీ కలుగలేదు.

### కరాచీలో బాంబు పేలింది

కరాచీ, ఆగస్టు 10:—
మొన్నటిరాత్రి కరాచీలో సదరు ప్రాంతంలో మార్కెట్టుకు దగ్గిరగా వకనాటు బాంబు పేలింది. అయిదుగురికి గాయాలు తగిలాయి. వారిని హాస్పిటలులో చేర్చారు. పోలీసువారు వెంటనే అక్కడికి వచ్చారు.

### సూరతు

ఈవాళ పొద్దున్న సూరతులో సగం కీర్తన పార్టీల బయలుదేరాయి. కొన్ని చోట్ల కాంగ్రెసు జండాలను గ్రేవకెత్తారు. కొద్దిమంది దుకాణాలను మూసేశారు. కొంతమందివిద్యార్థులు పాఠశాలలకున్ను కళాశాలకున్ను వెళ్ళలేదు. పోలీసువార్ని అన్ని వీధులలోను వుంచారు.

### సింధు హైదరాబాదు

సింధు రాష్ట్రంలో హైదరాబాదులో యీవాళ కొందరు ఊరేగింపుతో బయలుదేరారు. పోలీసువారు 8 మంది స్త్రీలను 14 మంది పురుషులను మొత్తం 22 మందిని అరెస్టుచేశారు.

### బొంబాయిలో బాంబుపేలింది

బొంబాయి, ఆగస్టు 10:—
నిన్నరాత్రి 12 గంటలప్పుడు బొంబాయిలో కోటప్రాంతంలో వకసినీమాహాలు యెదుట వకనాటు బాంబు పేలింది ఒకనికి కొద్దిగా గాయాలు తగిలాయి. అప్పుడే సినిమాఆట ముగిసినందున ప్రజలు హాలులోనుంచి వెలుపలకు వస్తున్నారు. హాలునుంచి రోడ్డుమీదికి వెళ్లే కాలిబాట మీద ఈబాంబు పేలింది.

ఈవాళ బొంబాయిలో అన్ని కళాశాలను తెరిచేవుంచారు. విద్యార్థులలో మిక్కిలి హెచ్చుమంది వచ్చారు. దుకాణాలన ముయ్యలేదు.

## చర్చిలు-రూజ్వెల్టు స్టాలిను సమావేశమా?

### కనడామండిరూజ్వెల్టు ప్రకటన

వాషింగ్టను, ఆగస్టు 9.—
చేపలుపట్టుటలో కులాసాగా ప్రొద్దుపుచ్చుటకై వారంరోజులక్రిందట కనడాకు పోయిన రూజ్వెల్టుగారు తిరిగి అమెరికా సంయుక్తరాష్ట్రములకు వచ్చిరి. కనడా దేశపు ప్రభుత్వాధికారుల నెవ్వరిని తాము చూడలే దనిరి.

చర్చిలు రూజ్వెల్టుగార్ల సమావేశ మెప్పుడు జరుగునన్న ప్రశ్నకు రూజ్వెల్టుగారి కార్యదర్శియగు ఎర్లీగారు ఏమీ జవాబు చెప్పలేదు.

చర్చిలు రూజ్వెల్టుగార్ల సమావేశంలో రష్యాప్రధాని స్టాలినుగారు పాల్గొనవలసి జర్మనురేడియో చెప్పుచున్నది. "వీరు ముగ్గురు కలియుదురేమో అని జర్మనీకి నుండె దిగులు పుట్టినది. అట్టి కలయిక మిత్రమండలికి అత్యంతవాంఛనీయం. జర్మనురేడియో వార్త నిజం కావలెనని మేము వాంఛించుచున్నాము. అని న్యూయార్కు టైమ్సు అను అమెరికనుపత్రిక వ్రాసెను.

## క్షామస్థితి

### ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 10:—
నేడు అందిన మొత్తము

| | |
|---|---|
| కాకినాడ పి. ఆర్. కాలేజి హాస్టలు విద్యార్థుల వసూళ్లు శ్రీ కె. నరసింహారావుగారి ద్వారా | రు. 87-8-0 |
| కర్నూలు జిల్లా పిపుల్లిగ్రామం వసూళ్లు శ్రీ వై. కృష్ణయ్యగారిద్వారా | రు. 35-0-0 |
| కృష్ణాజిల్లా పొట్టుపాడు రైతు సంఘం వసూళ్లు శ్రీ మాదల అంజయ్యగారిద్వారా | రు. 30-6-0 |
| లోగడ వచ్చిన మొత్తం | రు. 4,528-7-8 |
| మొత్తం | రు. 4,681-5-8 |

### రాయలసీమనిధి-బొంబాయి ఆంధ్రులు

బొంబాయి, ఆగస్టు 6:—
బొంబాయి ఆంధ్రమహాసభ కార్యకర్త సమావేశం శ్రీ భైరవరను హనుమంతరావుగారి అధ్యక్షతను మొన్నటిదినం జరిగినది. పర్. విజయగారి నిర్ణయం అనుసరించి బొంబాయిలో రాయలసీమ క్షామనిధికి వసూలుచేయబడుతున్న శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులుగారికి వసూళ్లు విషయమున అన్నివిధముల తోడ్పడవలయుననియు ఈ నెల 25 వ తేది అనంతరము బొంబాయికి రావలయుననీ దేశభక్తునికోరుటకు తీర్మానం గావింపబడెను.

## హిందూస్థాను టైమ్సుపై పోలీసు ఉత్తరువు

### అసెంబ్లీలో అడ్జరనుమెంటు తీర్మానము

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—
నిన్నటిదినము పోలీసువారు ఢిల్లీలోని హిందుస్థానుటైమ్సు పత్రికా కార్యాలయంపై దాడిసలిపి ఆ పాటిపత్రిక ప్రచురణను నిషేధిస్తూ ఉత్తరువు ఇచ్చినందులకు ఆక్షేపిస్తు నేటిదినం భారత అసెంబ్లీలో టి. టి. కృష్ణమాచారిగారు అడ్జరనుమెంటు తీర్మానం ఉపపాదించిరి.

దేశరక్షణచట్టం అనుసరించి పోలీసువారు ఈసోదా జరిపిరనియు, పత్రికాప్రచురణలు మూచి అందు ఆక్షేపణీయమగు అంశము లేదని తెలిసికొనిన పిమ్మట నిషేధపు టుత్తరువు ఉపసంహరించుకోబడెనని హోంమెంబరుగారు చెప్పిరి.

పోలీసువారు చట్టసమ్మతమగు విధమున వర్య తీసికొనిరని చెప్పి అడ్జరనుమెంటు తీర్మానమును అధ్యక్షుడు త్రోసివైచెను.

అత్యవసరములో ప్రాణనష్టం గురించి ప్రభుత్వంవారు విరాళాల తెలుపనందుకు కృష్ణమాచారిగారు మరొక అడ్జరనుమెంటుతీర్మానం ఉపపాదించి దీనినికూడ అధ్యక్షుడు త్రోసివైచెను.

## స్వంతబియ్యం ఎగుమతికి పెర్మిటులు

### మూడునెలల కోసారి

మదరాసు, ఆగస్టు 10:—
స్వంత భూములనుండి బియ్యం యితర చోట్లనున్న భూస్వాములు స్వంత ఉపయోగానికి నెలకొకసారి తెప్పించుకోవచ్చునని, అందుకు జిల్లాకలక్టర్లు అనుమతి ఎగుమతికి పత్రాలు యివ్వవచ్చునని యిదివరకు ప్రభుత్వంవారు ఉత్తరువుచేసియుండిరి. నెలనెలకు పెర్మిటులు యిచ్చుటవలన కలెక్టరు ఆఫీసులందు పనిఎక్కువగుటయేగాక, భూస్వాములకు ప్రతి నెల దరఖాస్తు పెట్టుకోవడం కష్టంగా నున్నందున మూడునెలల కొకసారి పెర్మిట్లు యివ్వవచ్చునని యిపుడు సివిలు సప్లయిసు కమిషనరు ఉత్తరువుచేసిరి. మూడు నెలలకోసారి 12 మణుగులకు 6 బస్తాలకు మించకుండా బియ్యం స్వంత ఉపయోగానికి తెప్పించుకోవచ్చును, అని సివిలు సప్లయిసు కమిషనరు ప్రకటించిరి.

### ఇండియన్ ఫైటర్సు సంఘము

పైసంఘమువారి యాజమాన్యమున రేపు బుధవారము (11-8-43) సాయంత్రము 3-30 గంటలకు త్యాగరాయనగరు, పాండీబజారుసమీపమున, దీపదూరు వీధియందు "టాకీలిలాస్" అనుథరమున బాలికలకు వీణ, గాత్రపుపాట నేర్పించుటకు పాఠశాల ప్రారంభోత్సవము గావింపబడును. ప్రారంభోత్సవము దివాన్ బహదూర్ ఎం. గోవిందరాయర్ సతీమణిగారివలన గావింపబడును. పరీ మత్తా వెంకటసుబ్బారావుగారు అధ్యక్షతాధిపత్యము వహించెదరు. శ్రీమతి పి. ఎ. దేవిగారు పాటకచ్చేరి గావించెదరు.

# కండ్లేరు ప్రాజెక్టు నిర్మాణం

## స్కీము అమలుజరిపిన వినుకొండతాలూకాలో కొవ్వు అంతమొందును

నర్సారావుపేట, ఆగస్టు 6:—

వినుకొండ తాలూకాలో కండ్లేరు ప్రాజెక్టు నిర్మాణావసరాన్ని గురించి శ్రీ సి. వి. అవధాని బి. ఏ బి. యల్. గారిట్లు వ్రాయుచున్నారు:—

గుంటూరుజిల్లాలో పల్నాడు వినుకొండ తాలూకాలు, మెట్టతాలూకాలలో రెండు, సకాలమున వర్షప్రాప్తి యీ ప్రాంతముల నుండదు. యిక్కడి ప్రజలు పంటలు సరిగా ఫలించని కారణమున చాలా దీదరికమును భవించుచున్నారు. వినుకొండ తాలూకాలోని దొండపాడు, కనుమల చెర్వు, కొప్పకొండ, నడిగడ్డ, అమ్మనుపాలెం గ్రామములలో చెరువులు కలవు. వీటి క్రింద కొంత భూమిసాగగు చున్నది. నీటిసప్లయి లేనందువల్ల యీ చెరువుల క్రింద ఆయకట్టు అంతయూ సాగుచేయుటకు సాధ్యమగుటలేదు ఉదాహరణగా దొండపాడు చెరువుక్రింద 2250 యకరముల భూమియుండగా 250 యకర్కములకు సాగుబడి అగుచున్నది. యిట్లే యితర చెరువులక్రిందకూడా, యీ చెర్వులకు నీరు సమృద్ధిగ సప్లయిచేయవచ్చును.

### కండ్లేరు ప్రాజెక్టు

వినుకొండకు పడమరగా సుమారు 15 మైళ్ళ దూరములో కండ్లేరు అనువాగు ప్రవహించుచున్నది. యీ కండ్లేటినీరు వరిపంటలకు మిక్కిలి ఉపయోగకరమని ప్రభుత్వపు వ్యవసాయ శాఖవారే తెల్పినారు. యీ కండ్లేరు ప్రాజెక్టు విషయమై ప్రభుత్వమువారు 1928 28 సంవత్సరములలో విచారణచేసి అప్పటి ఆర్థిక పరిస్థితులనుగురించి ప్రాజెక్టు అమలుజరుపుటకు వీలులేదని నిరసించినారు. అప్పటిలో ప్రభుత్వము విచారణచేసినది మూడు స్కీములు (1) పెదకండ్లేరు, చిన కండ్లేరు కలయుచోట ఒకరిజర్వాయరు నియమించుట, (2) గుట్లపల్లి వద్ద ఆనకట్టని ర్మించి అక్కడి నీటిని కాలువలద్వారా కనుమలచెర్వు దొండపాడు మొదలయిన చెర్వులకు తీసికొనిరావడము (3) ఆనకట్టనుండి కాలువ చిన్నగాలవలోని దానిద్వారా పైనచెప్పిన చెర్వులకు నీటిసప్లయిచేయుట మొదటిస్కీము రిజర్వాయరులోకి నీరు వరిపైర్లకు కావలసినకాలవలతో రాదనిన కారణమువలన తోసివేయబడినది. రెండవస్కీము సప్లయి ఛానలు చాలా పెద్దదిగ నుండవలయుననిన్నూ, అది అడవులు రాతిప్రదేశమునుండా ప్రవహించవలసి వచ్చునన్నిన్నూ, దాని మరమ్మత్తులు కాపలా మొదలగు విషయములలో యిబ్బందులు గలవను కారణములవల్ల తీసివేయబడినది. మూడవస్కీము అన్నివిధముల అమలుజరుపుటకు వీలయినదని తీర్మానమునకు వచ్చి కూడ ఆ స్కీము క్రింద సాగుయగు భూమియు 300 లకన్న యెక్కువగ నుండదన్న కారణముచేత దీనికూడ కాదనిరి. మరల 1936 సంవత్సరంలో విచారణ చేయబడి మూడవస్కీము క్రింద యావిధముగా అంచనా వేసినచో యు 500 లు సాగు చేయవచ్చునని, ప్రభుత్వమునకు సాలుగు 2500/- రూపాయికి అదనముగా ఆదాయము వచ్చునని యీ ఆదాయము స్కీముకు కావలసిన ఖర్చుతో లెక్క చూచిన 5% ఆదనపు యింజనీరింగు డిపార్టుమెంటువారు తీర్మానించినారు. అదియునూ గాక రెండవస్కీము విచారణ చేసి అమలు జరుప తగిన దేనన్న అభిప్రాయమును వెలిబుచ్చియున్నారు.

### స్కీము అమలు జరిపిన కరువుతీరును

స్కీము అమలు జరిపిన క్రొత్తగా సాగుబడి యగు యు. 500 గాక పైన చెప్పిన చెరువుల క్రింద నున్న భూమి యంతయూ సాగుబడియగును. యిది సుమారు యు. 3500 లు యీ భూమి అంతయూ పండించిన యీ తాలూకా ప్రజలకు కరువు యనునది శాశ్వతముగా తొలగిపోవును. సుస్థిరముగా జీవించెదరు. కనక రాష్ట్రములోని ప్రజాసంస్థల నన్నింటిని యీ విషయమయి స్థిరపరచి ప్రభుత్వమువారికి మహాజర్లు, డిప్యూటేషన్లు పంపించి యీ ప్రాజెక్టును వెంటనే అమలులో పెట్టులాగున తీవ్రప్రయత్నములు చేయవలసినదిగా కోరుచున్నాను. యిప్పుడుమనకు కావలసినది సప్లయి స్కీము అనగా 4 మైళ్ళలోని రెండు నది. అక్కడి రైతులు కాలువ కావలయునని చాలా ఆతురత ఉత్సాహముకలిగి తమశక్తి సంతయూ ధారపోయ సిద్ధముగా నున్నారు. కూలీలను చౌకరేట్లకు సప్లయిచేయు బాధ్యత వహించెదమని చెప్పుచున్నారు.

కండ్లేరు కాలువకు కావలసిన ప్రదేశములు చాలభాగము రిజర్వు ఫారెస్టులోనున్నవి. మిగిలినవి పట్టా భూములలోనున్నవి. కనుక వాటినణచుటకు యెక్కువ ధనము వెచ్చింపనక్కరలేదు.

### కీ॥ శే॥ వెంటపాటి తాతయ్య

నిడదవోలు, ఆగస్టు 8:—

నిడదవోలు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు కామ్రేడు వెంటపాటి తాతయ్య కడచిన [illegible] మరణించెను. [illegible]

# కర్నూలులో రేషనింగు

## అమలు జరుపకూడదను నిర్ణయం?

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, ఆగస్టు 9:—

మొన్న గురువారంనాడును నిన్నమధ్యాహ్నమును జిల్లాకలెక్టరుగారును తదితర ఉద్యోగులునుకలిసి పట్టణములో ఆహారవస్తువులకు రేషనింగు ప్రవేశపెట్టుపద్ధతి దీర్ఘముగా చర్చించిరి. గురువారంనాడు జరిగిన మీటింగులో బియ్యముమాత్రము తినువారికి దినానికి ¼ పడివంతున పంచిపెట్టుటకును, కాయధాన్యములు తినువారికి 5/16 పడివంతున తీర్మానించి 12 సంవత్సరములలోపల నుండువారికి యిందులో సగముభాగము ఇవ్వవలెనని కూడ అనుకొనియుండినప్పటికిన్ని, నిన్నటిదినం జరిగిన సమావేశములో జొన్నలు, సజ్జలు, మొదలగునవి దొరుకుట నమ్మకం లేదు గాన రేషనింగు ప్రవేశపెట్టకూడదని తీర్మానించిరట.

నందికొట్కూరు తాలూకాలో నున్న జొన్న, కొర్రధాన్యము ప్రభుత్వము వశము చేసికొనినట్లు జిల్లాకలెక్టరుగారు గత వారం ఒక ఉత్తరువుచేసిరి.

### ధరల నిర్ణయసంఘం

కర్నూలుతాలూకా ధరల నిర్ణయసలహా సంఘము నిన్నటిదినం సమావేశమై కిరసనాయిలు ధరను సీసా 0-3-8 నుండి 0-3-5 లకు తగ్గించుటకు తీర్మానించిరి.

### కిరసిను నూనెకు తిప్పలు

కర్నూలులో ఎలక్ట్రికు దీపములున్న యిండ్లుతప్ప అనేక యితరయింట్లలో వారమునిదినములనుండి కిరసనాయిలు లేనందున్నల్ల దీపములులేవు. చిల్లరగా అమ్ముస్థలములు లందేకాక డిపోలదగ్గరకు కూడ సీసాలు పట్టుకొని యాత్రస్థలములకు వచ్చునట్లు వచ్చుచేత్తప్ప వారికి కిరసనాయిలు దొరకుటలేదు. చిల్లరదుకాణదారులు తమ అంగడికి వచ్చువారి సీసాలను తీసుకొని వాటికి పేర్లువ్రాసి వరసగా పెట్టుచున్నారు గాని వాటిలో కిరసనాయిలు వేసియిచ్చుటలేదు. డిపోలవారు లేపుయిచ్చెదము మూపుయిచ్చెదమని తెలుపునట్లు చిల్లరదుకాణదారులు చెప్పుచున్నారుగాని దీనిరహస్యమేమో ప్రజలకు తెలియుటలేదు. చిల్లరదుకాణదార్లు తాము కిరసనాయిలు యిచ్చినవారిపేరు, తేదీ, కుటుంబసంఖ్య విషయములు వ్రాసియిచ్చినపిదపనే కిరసనాయిలు యికమీదట యివ్వబడునని చిల్లరదుకాణదారులు తెలుపుచున్నారు.

### కాపైన్ హార్వే రాక

మదరాసురాష్ట్ర దేశీయ యువజనరంగపు అధ్యక్షులైనట్టి గారు కాపైన్ హార్వే గారు నిన్నటిసాయంత్రం జిల్లాకలెక్టరు శ్రీ యం. శేషాద్రి ఐ. సి. యస్. గారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు ఆహారపరిస్థితులవల్ల ప్రజలు అన్నిచోటలను కష్టపడుచున్నారనియూ, ప్రభుత్వము దీనిని సరిచేయుటకు పూనుకొని అన్నివిధముల కృషి చేయుచున్నదని తీసుకొనవలసిన సరకులను దాచియుంచక ప్రజలకు సహాయము చేయవలెననిరి. దేశములో ప్రస్తుతం యెక్కువగానున్న డబ్బును డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికేట్లు కొనుటకు ప్రజలు చేయవలసిన కర్తవ్యమును గురించికూడ విపులముగా మాట్లాడిరి.

### విశాఖపట్టణము జిల్లాలో హిందీ ప్రచారము

చోడవరము, ఆగస్టు 8:—

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘ కార్యదర్శిగారైన శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు, విశాఖపట్టణము జిల్లాలో హిందీప్రచార అభివృద్ధి చూచుటకు సంచారము చేయుచు సందర్శనమున అనకాపల్లి, చోడవరము, కొత్తవలసడాబాలు వి చ్చేసిరి. ఈనెల 4 వ తేదీని అనకాపల్లిలోనూ 5 వ తేదీని చోడవరంలోనూ 7 వ తేదీని కొత్తవలసడాబాలులోనూ, సభలు జరిపి హిందీభాషా ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించిరి. పురప్రముఖులను, హిందీ ప్రచారకులను, విద్యార్థులను అధికముగ ఉత్సాహమును చూపుచున్నారు. ఆయా కేంద్రములలో కొందరిని సంఘమునకు సభ్యులుగా జేర్చియు, శ్రీ నాగేశ్వరరాయ హిందీ ప్రచారనిధికి విరాళములను వసూలుచేసిరి.

### వరంగలులో వేదసప్తాహం

వరంగల్, ఆగస్టు 7:—

ఇచ్చట ఆర్యసమాజపక్షమున దినాంక 2-8-43 నుండి వేదసప్తాహ మారంభమైనది. ఈ సప్తాహమందు శ్రీ మచ్చారి శంకరలింగంగారు శ్రీ మూలకల భీమయ్యగారు శ్రీ చెలుకు కాంతయ్య వకీల్‌గారు మున్నగు కార్యకర్తలు వేదప్రచారదృష్టిచే చాలా శ్రద్ధ వహించుచున్నారు. ఇందు ప్రాతఃసాయంకాలములయందు సంధ్యావందనము లు సాయం 8 గంటలనుండి 9-30 గంటలవరకు ఆర్యప్రతినిధి సభా (నిజాంస్టేట్) మంత్రులు నగు శ్రీ పండితనరేంద్రులచే వేదవ్యాఖ్యానము చేయబడుచున్నది. ఇచట ఆర్యసమాజ భవనని ర్మాణమునకై శ్రీ మచ్చారి శంకరలింగంగారు 500/- దానమిచ్చిరి. మరియూ కొన్ని మాసిజపాలకాలయములలో ధ్వంసమున్నారు.

# చేనేత పారిశ్రామికుల నిరుద్యోగం

## నివారణకు సూచనలు

(మా విలేఖరులవద్దనుండి)

నిడుబ్రోలు, ఆగస్టు 7:—

చీరాల, పేటపాలెం కేంద్రాలలో చేనేత పారిశ్రామికుల కేర్పడిన నిరుద్యోగతను విచారించి నిరుద్యోగులైవున్న పారిశ్రామికులకు పని కల్పించేనిమిత్తం ఒక ప్రణాళికను తయారుచేసేటందుకు గుంటూరుజిల్లా సహకారసంఘముల డిప్యూటీ రిజిస్ట్రారుగారైన శ్రీ కె. నాగరత్నదేవరుగారు చీరాలకు వచ్చిరి. ఈ విచారణలో పాల్గొనేందుకు చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘ సాధారణ కార్యదర్శిగారైన శ్రీ ప్రగడ కోటయ్యగారు, గుంటూరుజిల్లా చేనేతపారిశ్రామికుల సంఘాధ్యక్షులైన శ్రీ ఆకురాతి రంగనాయకులుగారు ఆహ్వానింపబడిరి. నిన్నటి ఉదయం రహదారి బంగళాలో చేనేతపారిశ్రామికుల సమావేశము, శ్రీ నాగరత్నదేవరుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ నాగరత్నదేవరుగారు మాట్లాడుచూ, అధికారులు తయారుచేసిన అంకెలనుబట్టి చీరాల, పేటపాలెం కేంద్రాలలో 6100 మగ్గములున్నవనియు, అందు ప్రస్తుతం చేనేతవస్త్ర వ్యాపారులక్రింద 1250 మగ్గములు, స్వతంత్రముగ 480 మగ్గములు, చీరాల, పేటపాలెం, పందిళ్లపల్లి సహకారసంఘములలో 380 మగ్గములు, ప్రభుత్వపు చేతినేత కేంద్రములలో 810 మగ్గములు పని చేయుచున్నవనియు, వ్యాపారుల క్రింద పని చేస్తున్న 1250 మగ్గాలవారికి పూర్తిగ పని లేదనియు, చేతిలోని పని అయిపోగానే వారు కూడా నిరుద్యోగులు కావచ్చుననియు, యిప్పటికే 2780 చేతి మగ్గములు పనిలేకుండా మూలపడియున్నవనియు, నిరుద్యోగులుగా వున్న యీ పనివారలకు పనికల్పించేదానికి, ఈ కేంద్రాలలో వున్న సహకార సంఘాలు పూనుకొంటాయి అనియు, యించుకుగాను ప్రభుత్వంవారు తీసుకొనవలసిన చర్యలను గురించి, తెల్పవలసిందని ప్రముఖులను చేనేత పారిశ్రామికులను కోరిరి. చేనేత పారిశ్రామికుల కేర్పడిన ఈ నిరుద్యోగతను తొలగించేదానికి సహకారశాఖవారు పూనుకొన్నందులకు, వారికి కృతజ్ఞతను ప్రకటించుచూ, శ్రీ ప్రగడ కోటయ్యగారు ఈ దిగువ సలహాల నొసంగిరి.

### కొన్ని సూచనలు

1. 800 మగ్గములు కల్గియున్న ఈ పూరుపాలెం, 1600 మగ్గములు కల్గియున్న జాండ్రపేట కేంద్రములలో సహకార సంఘాలు లేవందున అచ్చట వెంటనే సహకారసంఘాలు నెలకొల్పవలెను.

2. చీరాల, పేటపాలెం, పందిళ్లపల్లిలో వున్న 13 చేనేత సహకార సంఘములలో కనీసం, 2500 మగ్గములకైనా పని కల్పించవలెను.

3. ప్రభుత్వపు చేతినేత కేంద్రము నెంబరే, 1500 మగ్గములకు తగ్గకుండగా జేర్చుకొని పని ప్రారంభించవలెను.

(4) పై అంచనాలప్రకారము, చేనేత సహకారసంఘములలోను, చేనేత కేంద్రములలోను, మగ్గాలకు పని కల్పించవలెనంటే నెలకు కనీసం, 450 బేళ్ల నూలును ప్రభుత్వంవారు సరఫరా చేయవలెను.

(5) చౌకబట్ట ఉత్పత్తికి యీమగ్గాలవారందరూ పూనుకొని పనిప్రారంభించిన నెలసగాని రాష్ట్రీయసంఘంనుండి మజూరీలు రావు కావున, యెప్పటికప్పుడు నెలపాడుసునా నేతపనివారలకు మజూరీలను యిచ్చుచుండుటకుగాను జిల్లాసహకార బ్యాంకునుండి కనీసం ఒకలక్షరూపాయల అప్పునైనా కేంద్రములోని సహకారసంఘాలకు యిప్పించవలెను.

ఈ సూచనలు సభవారు, డిప్యూటీ రిజిస్ట్రారుగారు అంగీకరించిరి. అంతట, ఈ పూరుపాలెంగ్రామములో సంఘస్థాపనకు కావలసిన విషయములను చూడవలసినదిగ శ్రీ ఆకురాతి రంగనాయకులుగారు కోరబడిరి. చీరాల, జాండ్రపేటలో చేనేతపారిశ్రామికుల బహిరంగసమావేశములు యేర్పాటుచేయబడెను. డిప్యూటీ రిజిస్ట్రారుగారైన శ్రీ నాగరత్నదేవరుగారు, శ్రీ ప్రగడ కోటయ్యగారు చేనేత పారిశ్రామికులందరూ సహకారసంఘాలలో విరివిగా చేరి యీ సదవకాశమును చేబట్టి పాటుపడాలని పారిశ్రామికులను హెచ్చరించిరి.

### గురజాల

ఆగస్టు 8:—పల్నాడు తాలూకా యువజన సంఘ సమావేశం 5 వ తేదీ గంగవరంలో నడింపల్లి వెంకట సుబ్బారావు అధ్యక్షతను జరిగింది. వివిధ ప్రాంతాలనుండి 20 మంది యువకులు హాజరయినారు. ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పి. అజద్ ఖాన్ (అధ్యక్షుడు) కోలా సైదులు రెడ్డి (కార్యదర్శి) వంకాయలపాటి వెంకటసుబ్బయ్య, చెన్న ఆనంతరామయ్య, సంకురు కోటయ్య, యస్. బుచ్చయ్య, నడింపల్లి వెంకట సుబ్బారావు సురియిద్దరిని కో ఆప్టు చేసుకోడానికి యీ కమిటీకి అధికార మివ్వడమైనది.

# రాయలసీమ నిధి

## కృష్ణాజిల్లా వసూళ్లు

నూ జి వీడు

కృష్ణాజిల్లా వసూళ్లగూర్చి శ్రీ న. సత్యనారాయణగారు (రాయలసీమ నిధి కోశాధికారి) ఈ క్రింది వివరాలు తెలుపుచున్నారు:—

| | |
|---|---|
| పాములు 125, ఉయ్యూరు సంస్థానం వుద్యోగులు 116, ఇందుపల్లి రాజాగారు 100, విద్యార్థులు, వర్తకులు కలిసి 58, బి. కె. సింగు మెమోరియలు క్లబు 19-3-9, చిల్లర వసూళ్లు 10-1-3 కానూరు గ్రామస్తులు 80-10-0 పెరుకుడివంతెన 11-0-0 హనుమాను జంక్షను 9-0-0. | |
| మొత్తం | రు. 479-15-0 |

### గుడివాడ

| | |
|---|---|
| 1. శివలాలు రామరతనుగారు, 2. మార్వారీ జయిను సంఘం, 3. కమ్మవర్తకులు చెరి 100 రు. | 800-0-0 |
| ఆంధ్రమహాసభ | 85-0-0 |
| న్యాయవాదిసంఘం, భుజబల పట్నం చెరి 50 మొత్తం | 100-0-0 |
| డాక్టర్లు కెమిస్టులు కలిసి | 89-0-0 |
| పునుకొల్లరామస్వామి, గొల్లపల్లి గోపాలకృష్ణయ్యదంపతులు చెరి 25 | 50-0-0 |
| కౌట్రగడ్డ గోపాలకృష్ణమూర్తి | 16-0-0 |
| చిల్లరవసూళ్లు | 13-0-0 |
| కొల్లిపర రాఘవయ్య, ఉపద్రష్ట పాపన్నశాస్త్రిగార్లు చెరి 10 | 20-0-0 |
| త్రిపురనేని పట్టాభిరామయ్యగారు | 5-0-0 |
| మొత్తం | 686-0-0 |

### వెడన

| | |
|---|---|
| గ్రామస్తులు | 255-0-0 |
| చిల్లరవసూళ్లు | 28-5-11 |
| నిమ్మపండు అమ్మకం | 15-0-0 |
| తిమ్మన లక్ష్మయ్యగారు | 11-4-0 |
| మొత్తం | 309-9-11 |

### మచిలీపట్నం

| | |
|---|---|
| విద్యార్థులు | 61-5-0 |
| మానసంఘం | 55-0-0 |
| పూలదండల అమ్మకం | 77-0-0 |
| చిల్లరవసూళ్లు | 85-2-8 |
| శ్రీ వెంకటసుబ్బారావుగారు 25 | |
| మద్దుల. వేంకటసుబ్బయ్య, మాటూరి వేంకట సత్యనారాయణ, హుడా చైర్మన్ వ్యాంగార్లు చెరి 7 | 45-0-0 |
| శ్రీమతి పురాణం కర్రమల్లమ్మ, మెట్టు సుబ్బయ్యగార్లు, సుప్రదాత, వర్రిగూడం కార్మికులు చెరి 10 | 40-0-0 |
| పరోపకార సంఘం 6-10-0, పాములు, విద్యార్థులు రు. 9, సామవేదపాఠశాల, 2-14-0, చిన్న మొత్తాలు 21-0-0 | |
| మొత్తం | 377-15-8 |

### బెజవాడ

| | |
|---|---|
| చుండూరి వేంకటరెడ్డిగారు | 1116-0-0 |
| పథకం | 293-8-0 |
| పబుకలక్టరు కపూరు ఐ. సి. ఎస్. కాకరపర్తి భావనారాయణగార్లు చెరి 250 | 500-0-0 |
| జగ్గయ్యపేట గ్రామస్తులు | 201-0-0 |
| ఆంధ్ర సిమెంటు కంపెనీ, ఆంధ్ర నిర్మాతల సంఘం, సి. రాజగోపాలాచారి, జి. మల్లికార్జునరావుగార్లు చెరి 116 రు. | 464-0-0 |
| ఆలపాటి వెంకటరావుగారు రు. | 101-0-0 |
| చిట్టూరి రామకృష్ణయ్య, కట్టర పాపయ్య, ఆలిబేగుగార్లు చెరి రు. 100 | రు. 300-0-0 |
| పి. రామకోటయ్యగారు కింకర ఫౌండరీయజమాని చెరి 75 రు. | 150-0-0 |
| భగవన్నారాయణగారి వసూలు రు. | 11-0-0 |
| ఎం. శ్రీరామమూర్తిగారు, ములుకుట్ల ఆఫీసువారు చెరి 10 రు. | 20-0-0 |
| మొత్తం | 3,156-8-0 |
| కే. భావనారాయణగారి ఖర్చులు | 62-10-0 3,093-14-0 |
| కృష్ణా సహకార సెంట్రలుబాంకు | 250-0-0 |
| ఆంధ్ర స్వీన్నరన సంఘోద్యోగులు | 14-8-0 |
| భారత లక్ష్మీబాంకి | 50-0-0 |
| రావుబహదూరు సెడింబి హనుమంతరావు పంతులుగారు | 50-0-0 |
| చిత్తరువు నాగేశ్వర రావుపంతులుగార్లు | 16-0-0 |
| భారతలక్ష్మీ బాంకి ఉద్యోగులు | 6-0-0 |
| | 386-8-0 |


# వ్యాపార మర్మాలు

ఈ దిగువ వ్యాపార మర్మాలను తెలుసుకొని ధనాన్ని ఆర్జించుకొనండి. ఈ మర్మాలన్ని ఒక పారిశ్రామిక శాస్త్రజ్ఞునిచే (ఎం. ఎస్‌సి.) పరిశీలింపబడి ఆమోదింపబడినవి. సులభము, చవక, ఎక్కువలాభాలు గణింపకొనవచ్చును.

కార్బన్ సాల్యూషను:—బిరడా వేయబడిన సీసాను సాల్యూషనులో నుంచి ఆరపెట్టుడు. సీసాపైన అందముగా పొరయేర్పడి, నూనుకొనును. మందును తయారు చేయు ప్రతి ఒక్కరికి అవసరము.

2. దోమనూనె:—కొలదిచుక్కలు దోమలను పోగొట్టును.

3. మూషిక సంహారి:—ఎలుకలను చంపుమందులలో కెల్ల ప్రశస్తమైనది.

4. కుట్టు యంత్రము:—నూనె ఒకే ఒక దినము. ప్యాకుచేసి అమ్మవచ్చును.

5. వార్తాపత్రికలు, మేగజైనులలోని చిత్రాలు, వ్యంగ్యచిత్రాలు, యింకొక కాగితముమీదకు, వూరికే రుద్ది మార్చవచ్చును.

6. ఫ్లిట్‌వంటి స్ప్రే:—అన్నిరకాల ఈగలను, దోమలను, అపాయకరమైన చీమలను చంపివేయును, ప్రశస్తమైన క్రిమి సంహారిణి. ప్రతిదానికి చేయు విధానము మొదలైన పూర్తి వివరాలకు, ఫార్ములాకు రు. 0-12-0 డబ్బు ముందుగా పంపిన పోస్టేజి ఉచితము. బాబులుఇంగ్లీషులో వ్రాయవలెను. M(2-82)

COMMERCIAL SYNDICATE,
No. 8, Chowk Mati, Lahore.

ఔత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్సు సొసైటి లిమిటెడ్

హెడ్డాఫీసు - మద్రాసు.

1942 సం॥రపు ఫలితాల సంగ్రహం

| | |
|---|---|
| ప్రీమియం రాబడి | రూ. 3,83,022-12-0 |
| జీవితఫండుకు చేర్చినది | రూ. 2,82,421-8-5 |
| జీవితఫండు | రూ. 12,90,434-1-7 |
| ఆస్తులు | దాదాపు 14 లక్షలు |

విద్యా, వివాహపు యెండోమెంటు పాలసీల ఆకర్షణీయమైన స్కీములకు వ్రాసి తెలిసికొనుడు.

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోపన్
నాడీపరీక్ష నిపుణులు
ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.
కాకినాడలో 2 రోజులు: ఆగస్టు 13, 14 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు.
రాజమండ్రిలో 2 రోజులు: ఆగస్టు 15, 16 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు, గోదావరి రైల్వేస్టేషను దగ్గఱ.
ఏలూరులో 2 రోజులు: ఆగస్టు 17, 18 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు
టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,
ఎగ్మూరు, — మదరాసు.



ఇండియా టైరు
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

సోలిసిటర్‌మార్కు అరవిందు ధోవతులు.
ప్రసిద్ధి కెక్కిన ఈ మార్కు ప్రతిఅరవిందు ధోవతి మీదా వుంటుంది
అందమునకును, చల్లదనమునకును ప్రసిద్ధి కెక్కినవి సన్నని నూలుతో తయారైన ఈ అరవిందు ధోవతులు వుతికిన కొలది మెత్తబడి చూచుటకు మనోహరముగా నుండును
అరవిందు మిల్సు లిమిటెడ్, అహమ్మదాబాదు
ఎజెంటు: బోడా బిరదమల
Av. 2

# సంతానము తప్పక కలుగును

## మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "వ్రెగ్నాలో" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "వ్రెగ్నాలో" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ క్రిందిచిరునామాకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

# శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కద్దరుకైండు వెల రూ. 2-0-0. పోస్టేజితోసహా రు 2-8-0 పంపి కాపీని ఆర్. రిజిస్టర్డు ద్వారా పంపబడును వి. పి. ద్వారా పంపబడవు.

వలయువారు :

## ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.



# గట్టి సంచులలోనుంచి విత్తులు

నాణ్యము, చౌక రెండూ కలసిన మంచి కాఫీ విత్తులకు, 3, 7, పౌండు సైజులలో ఉద్రమైన సంచీలలో పోసి శీలుచేయబడిన, స్టేన్సు సెలెక్ట్ ముద్రి నీలగిరి కాఫీకే వాడండి.

స్టాకిస్టులకు మామూలు పద్ధతులకు పరభాగాచేయుటకు కలిగిన అని వార్యమైన నిలంధనలు, ఆంగ్లాదాయములు యింకను వున్నవి. త్వరలో అవకాశం కలుగడంతోనే, మా ఒక్కటన రకం కాఫీవిత్తులు 3, 7 పౌను సంచీలను దుకాణాలకు ధారాళంగా పంపుతాము. అంతవరకు ఓపికతో వుండవలసినదని మా ఖాతాదారులను కోరుచున్నాము.

ప్రశస్తమైన సెలెక్టెడ్

## స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,

కూనూరు ఏజంట్సు,

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజంట్లు: సెంట్రల్ బ్యాంక్ బ్రదర్సు, 12 అండ్ 13, వైనాబజారు, మద్రాసు.

కాకినాడ ఏజంటు:—ఖానం హనుమంతరావు, మర్చంటు ఏజంటు, కాకినాడ.

బెజవాడ ఏజంటు:—ఎస్. సి. పాల్, మల్లప్పరాజు, మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్సు, బెజవాడ.

మధుర ఏజంట్సు:—స్టేన్సు కాఫీ అండ్ జనరల్ ఏజన్సీ, 77, అప్పర్ వెస్టి వీధి, మధుర.

సేలం ఏజంట్లు:—మెసర్సు వెంకటేశ్వర అండ్ కో, సేలం పోస్టు కైవేస్టేషనుదగ్గర, సేలం.

త్రిచి ఏజంట్లు:—అర్జునం అండ్ కో, కాలోనేడిస్, గార్డెన్ లైన్సు, టెప్పాకులం పోస్టు, తిరుచునాపల్లి.

కుంభకోణం ఏజంటు:—ఎం. అలగప్పన్, మర్చంట్ ఏజంటు, కైవేస్టేషన్ హనుమాన్ కోయిల్ రోడ్, కుంభకోణం.



# పేటు హార్సు

పరిమళ స్నానం పౌడరు

స్నానం చేయుటకున్ను శుభ్రముగా యుంచుటకుమిక్కిలి లేపుపయోగకరమైనది

తయారుచేసినది:—

ఇండో కమర్షియల్ సిండికేటు, విజయపురం (ఎస్. ఐ. ఆర్.)



# "లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్రాదికి



# కాశ్మీర్

దగ్గులఅమోఘనివారిణి


## భారత శాసనసభ-ఆహార సమస్య

(1-వ పేజి తరువాయి)

భారతదేశ ఆహారసమస్య పైకగపడుచంతసులభమైనది కాదు. భారతదేశములో ప్రతివాడు ఒకపాను ఆహారధాన్యములను ఉపయోగించుచో దేశమంతకిని 5 కోట్ల 5 లక్షుల టన్నులు కావలెను నిత్తనములకు 45 లక్షుల టన్నులు కావలెను. అనగా మొత్తము 5 కోట్ల 50 లక్షుల టన్నులు కావలెను. దేశములో సగముమంది 1½ పౌనుల చొ॥ వినియోగించుచో 6 కోట్ల టన్నులు కావలెను. దేశములో ఉత్పత్తి 4 కోట్లు లేక 5 కోట్ల 10 లక్షులు. వ్యయసాయదార్లు యెక్కువగా ఉపయోగించుకొనుచో వ్యయసాయకులు కానివారికి సప్లయితగ్గును.

భారతదేశమును ఏకఖండముగా పరిగణించి యిదివరలో ఆర్థిక విధానముల నవలంబించుచుండిరి. ఆర్థికజాతీయతత్త్వము మంచిదే. కాని ఈ తత్త్వమునకు విపరీత ప్రాముఖ్య మొసంగి ఆహారధాన్యముల కొరత యేర్పడినప్పుడు వివిధ రాష్ట్రములు పరస్పరసహకారము చేసికొన వీలులేకుండ చేయుటయు, దేశమొత్తమునకు ఒక్కటగు ఆర్థికవిధానము నవలంబింప వీలులేకుండ చేయుటయు చాలా ఉపద్రవకరమగును. సమష్టి ప్రయోజనమును గుర్తించి అందరికి అంగీకారమగు పద్ధతి నేర్పరుచుట కష్టమగును. ఒకవేళ నేదైన ఒడంబడిక జరిగినను, దానికి అనేక ఆటంకములు కలుగును. ప్రతివారు ఆ ఒడంబడికను భగ్నము చేయ జూచుచుందురు. ప్రస్తుత యుద్ధమునకు యిట్టి పరిస్థితులే కారణభూతమయ్యెను. భారతదేశము లో ప్రస్తుతము ఆహారవిషయమున యిట్టి దుస్థితి నేర్పడుటకుగూడ యిదియే కారణము.

### ఆహారోపనంఘము

ఆహారము విషయమై దీర్ఘవాయిదా ప్రణాళికలు వేయుట కేర్పరుపబడిన కమిటీవారు నివేదిక తయారు చేయుచున్నారు. ఆలస్యము సేమియు లేకుండ ఈ నివేదికపైచర్యగైకొనవలెనని ప్రభుత్వమువారు దుర్దేశించుచున్నారు. ఆహారసమస్యా పరిష్కారమునకై తోడ్పడుచున్న వ్యవసాయశాఖ యుద్ధరవాణాశాఖ మున్నగు శాఖలకు యిందుమూలకముగా పృచ్ఛజ్ఞత దెలుపుచున్నాను.

### ఇండియాప్రభుత్వ బాధ్యత

అఖిలచంద్రదత్తుగారు మాట్లాడుచు కేంద్రప్రభుత్వమునకును రాష్ట్రప్రభుత్వములకు నడవలసిన పరస్పర సంబంధ[illegible] గైకొని కేంద్రప్రభుత్వము వారు ఆహారసమస్య విషయమై తమ బాధ్యతలను వదులుకొన కూడదనియు భారతదేశమున కంతకును వర్తించుసమగ్రమగు విధానమును నిర్ణయించి అమలుపరుచవలెనని కోరిరి.

ఆహారద్రవ్యాల స్థానికపక్క వగనున్న రాష్ట్రాలు స్థానికపక్క వగనున్న రాష్ట్రాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడియుండకూడదనియు పంగరాష్ట్రమును క్షామప్రదేశముగ ప్రకటించవలెననియు, భారతదేశమునుండి ఎగుమతులను పూర్తిగ నిషేధించి ఇతరదేశాలనుండి ఆహారద్రవ్యాల దిగుమతులకై తను ఏర్పాటులను ఇండియాప్రభుత్వమువారు గావింపవలెనని దత్తుగారు కోరిరి.

### ప్రభుత్వపు అవకతవకచర్యలు

పిమ్మట సర్ అబ్దుల్ గజనవీగారు వంగరాష్ట్రపు దుస్థితిని వివరించుచు ఇట్లు చెప్పిరి:—

యుద్ధము ప్రారంభమైనది మొదలు ప్రభుత్వమువారి అవకతవకచర్యలవల్ల బెంగాలులో పరిస్థితులు నానాటికి విషమించినవి. తప్పకతప్పదు. ఆహారధాన్యాల నిలవలెక్కలను తయారుచేయు విషయమునగాని ప్రజల అవసరములను తెలుసుకొను విషయమునగాని ప్రభుత్వమువారు ఎట్టి శ్రద్ధచూపలేదు. గోధుమల స్టాకును కంట్రోలు చేయుటకు ప్రభుత్వమువారు కొన్నిప్రయత్నాలు గావించిరిగాని ఆప్రయత్నాలన్నీ నిష్ఫలమైనవి. ఈ దేశంలో ఆహారద్రవ్యాల స్టాకులను గాచి రహస్యంగ వాటిని ఎక్కువధరలకు అమ్మడం ప్రారంభించినది యునైటెడ్ కింగడం కమర్షియలు కార్పొరేషనువారే అని నా అభిప్రాయము.

### బర్మాబియ్యం దిగుమతులు బందు

బర్మానుండి దిగుమతియగు బియ్యము కార్మికులు లుపయోగించుచుండుటచే బెంగాలులో పండిన మేలురకం బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపుటకు వీలుండెను. జపానువారు బర్మాను స్వాధీనపరచుకొనుటచే బర్మానుండి బియ్యం సప్లయిలు నిలచిపోయినప్పుటకూడ ప్రభుత్వమువారు బియ్యం సప్లయి సమస్యవిషయమై ఎట్టి శ్రద్ధనహించలేదు. పైపెచ్చు వంగరాష్ట్రమునందని బియ్యపుస్టాకు ఇతర రాష్ట్రాలకు పంపబడెను. శత్రుదాడులకు వంగరాష్ట్రము గురికావచ్చుననియు, అందువల్ల బియ్యపు స్టాకులను అపాయములేని ఇతర ప్రాంతాలకు పంపుట ఉచితమనియు వాదింపబడెను.

### ప్రభుత్వపు నిర్లక్ష్యభావం

వంగరాష్ట్రంలో పరిస్థితు లింత విషమంగవున్నను ప్రభుత్వంవారింకను నిర్లక్ష్యభావం ప్రకటించుట విచారకరము. ఉద్దేశాలు కారణాలు తెలుపక ప్రభుత్వమువారు బెంగాలులో ఆహారద్రవ్యాలను కొనచున్నారు. రాష్ట్రంలో ఆహారం కొరతవల్ల ప్రజలు అనుభవించుచున్న దుర్భర బాధలను ప్రకటింపకూడదని పత్రికాధిపతులకు కఠినమగు ఉత్తరువు లివ్వబడినవి. ఈ కారణములవల్ల రాష్ట్రంలో ఆకలిబాధచే మలమల మాడుచున్న లక్షలకొలది ప్రజలు సహాయార్థం కొంతకాలమైన ప్రోగుచేయుటకు కూడ వీలులేని పరిస్థితి నేర్పడినవి. ప్రభుత్వమువారు వంగరాష్ట్రానికి అన్నపు భిక్షపెట్టి ప్రజలు ఆకలిబాధచే మరణింపకుండునట్లు చేయవలయునని కోరుచున్నాను.

### గర్హ్యమగు వైఖరి

ఆంగ్లేయపత్రపు నాయకుడు సర్ హెన్రి హిచ్చర్డ్సనుగారు మాట్లాడుచు ఇట్లుచెప్పిరి:—

ఈ సమావేశం కార్యక్రమము నిర్ణయించంలో ప్రభుత్వమువారిని నేనెంతమాత్రము అభినందింపజాలను. ఒకవైపున ప్రజలకలిబాధచే మలమల మాడుచున్నారు. ఆహారసమస్య తీవ్రరూపము దాల్చుటవల్ల సమపరిస్థితు లేర్పడినవి. దేశంలో అశాంతి, అసంతృప్తి వ్యాపించియున్నవి. ఈ సమయంలో ప్రభుత్వంవారు ఈ క్లిష్టపరిస్థితులను గురించి సభలో చర్చ సలుపకుండ అప్రాముఖ్యమగు కొన్ని బిల్లులపై చర్చలతో కాలహరణం గావించుట ఎంతయుగర్హ్యమని నా అభిప్రాయము. (వినుడు వినుడు) ఇంతే జరిగినను సకాలముననే తగుచర్య తీసుకొనే అవసరమను సూత్రపు ప్రాముఖ్యాన్ని ప్రభుత్వంవారింతవరకు గుర్తెరుగకుండుట శోచనీయము. ఇతర దేశాలలో ప్రభుత్వాలు యుద్ధము ప్రారంభమగుకాగానే ఆహారద్రవ్యాలను సక్రమంగ పంపిణీపెట్టువిషయమై పథకములను తయారుచేసినవి. కాని భారతదేశంలో యుద్ధం ప్రారంభమై కొన్ని సంవత్సరాలు గడచినప్పుడు ఆహారశాఖ ఏర్పరుపబడెను. భారతదేశంలో కొన్ని ఆహారపదార్థాలకు కొరతలేకున్నను సకాలము పరకుకొనినిలవచేయు విధానాన్ని ప్రభుత్వంవారు అనుసరింపనందున నేడు మన కీదుస్థితి ఏర్పడినది.

చక్కని అనుభవముగల ఒక ప్రముఖ ఆహారశాఖ అధికారిగ నియమించి అతడు సకాలము నంతయు ఈశాఖనిర్వహణకై వినియోగించునట్లు చేయుట అవసరము. రెండు మూడు శాఖలతో ఈ ఆహారశాఖ పరిపాలనా బాధ్యతను ఒకే అంటకట్టుట పరియుసపద్ధతి కాదు.

### ప్రభుత్వం ఆర్థిక విధానముల్లో కలుగుచున్న నష్టం

టి. టి. కృష్ణమాచారిగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

ఈ విషయాలలో తమకు పూర్తి అధికారాలు లేవని ప్రభుత్వంవారు వాదించుచు విపరీతముగ నున్నదనిరి. ప్రభుత్వంవారు తమ బాధ్యతలేదని ఊరకొనరాదు. ఈ సమస్యను పరిష్కరించుపని వారిది. ప్రజల స్వాతంత్ర్యాన్ని అరికట్టు విషయమై సాటిలేనిశ్రద్ధ పట్టుదలచూపుచున్న ప్రభుత్వవర్గ ప్రజలకు ఆహారమిచ్చు విషయమున అట్టి శ్రద్ధ పట్టుదల ఎందుకు చూపరాదని ప్రశ్నించుచున్నాను. అంతేకాక ప్రభుత్వంవారి ఆర్థికవిధానంవల్ల పరిస్థితులు మరింత విషమించినవి. దేశంలో చలామణి అధికమైనదనినని అరికట్టడానికి ప్రభుత్వంవారు తగు శ్రద్ధ వహించడం లేదు."

సర్ మహమ్మద్ యూసుఫ్‌గారు మాట్లాడుచు ప్రభుత్వసభ్యులు చెప్పిన మాటలవల్ల విభిన్నరాష్ట్రాల ప్రభుత్వాలు సహకారభావం ప్రదర్శించలేదని స్పష్టమైనదనిరి. ఈ పరిస్థితివల్ల భారతదేశానికి అర్థనష్టాలుల్లనని తనకుగల నమ్మకం. ఈ సంఘటనలవల్ల మరింత ధ్రువపడినదనిరి.

### బీహార, అస్సాంరాష్ట్రాలు

బిహార రాష్ట్రంలోని పరిస్థితులుగూర్చి హైదరు ఇమాం గారు, అస్సాంరాష్ట్ర పరిస్థితులగూర్చి అబ్దుల్ రషీదు చౌదరిగారు మాట్లాడిరి.

ఈ రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదించకుండ పరకుల రవాణాకార్యమయమై ఇండియాప్రభుత్వమువారు అన్ని నిర్బంధాలు తొలగించినందున ఆ రెండు రాష్ట్రాలలో పరకులధరలు పెరిగి విషమపరిస్థితి నేర్పడినదనిరి.

### ఇండియా ప్రభుత్వం బాధ్యత

యం. యం. జోషిగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—నేటిదినం దేశంలో ఈ విషమపరిస్థితు లేర్పడుటకు రాష్ట్రీయ ప్రభుత్వములతో పాటు ఇండియాప్రభుత్వం కూడ కొంత బాధ్యతను వహింపక తప్పదు. రాష్ట్రప్రభుత్వాలకును కేంద్రప్రభుత్వానికిని భిన్నాభిప్రాయము లేర్పడుటవల్ల పూర్తి సహకారభావం లేకుండెనని ఆహారశాఖసభ్యుడు తెలిపెను. కాని రాజప్రతినిధికార్యవర్గసభ్యులలో నైనా పూర్తి సహకారభావం వున్నదాయని ప్రశ్నిస్తున్నాను. ఆహారసమస్య తీవ్రరూపం దాల్చుటకు చలామణి అధికమగుట ఒకకారణమని ఆహారశాఖసభ్యుడు చెప్పెను చలామణిని నిరోధించువిషయమున ఆర్థిక

## మదరాసు ధరలు

### వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 10.

(581 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

| | |
|---|---|
| శ్రీ తెల్లరకం మెషీన్‌పప్పు ఆఫీసురకం | |
| ,, ,, ,, | 83-0-0 84-4-0 |
| పేరు సెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం | స్టాకులేదు |
| ఎక్స్‌పెల్లర్ | 166-0-0 |
| పెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి | 15-4-9 |
| ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం | 195-0-0 |

### చక్కెర

| | |
|---|---|
| కాన్పూరు | 48-15-8 46-5-9 |

### బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 10 — 1-0 గం.

| | |
|---|---|
| సవరను 1-కి (టోకు ధర) | 53 4- |
| సవరను 1-కి (చిల్లర ధర) | 53-8 0 |
| పెట్లా బంగారు (తులం) | 74-8-0 |
| గోల్డు మూసా తులము 1-కి | 78-12-0 |
| సీమవెండి తులము 100-కి (రెడి) | 109-0- |
| వెండి తులం 1-కి | 1-1 9 |

### స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, ఆగస్టు 9:—

జపాను పట్టుపలె కనబడునూలు

| | |
|---|---|
| (5 పౌనుల కట్ట) | రు. అ. పై. |
| 4/2 నిప్పాన్ చలవరకం | 34-8-0 |
| జపాను రెయాన్ నూలు (సింగిలు) | |
| (10 పౌనుల కట్ట) 150 (ఏ) | స్టాకులేదు |
| (150 నెం. 1) జోతి | ,, |
| 2/150 స్టార్ ఎలీ ఫెంటు (10 పౌనులు) | |
| జపాను రెయాన్ నూలు | స్టాకులేదు |
| మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు | 18-0-0 |
| 40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు | 10-14-0 |
| 60 నెం (5పౌనులు) బూడిదరంగు | 19-1-0 |
| 80 నెం (5 పౌనులు) | 28-0-0 |

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

| | |
|---|---|
| 30 కొచ్చిన్ (10 పా॥ కట్ట) | స్టాకులేదు |
| 30½ కంబోడియా (10 పా॥ కట్ట) | 17-4-0 |
| 30 నెం కామధేను (10 పా) | 21-2-0 |
| 40 నెం కొచిన్ (10 పౌను) | స్టాకులేదు |
| 50 నెం పయనీరు (5 పా) | 21-8-0 |
| 60 నెం కొత్తారి | 21-0-0 |
| 60 నెం ధనలక్ష్మి (5 పా) | స్టాకులేదు |
| 50 ఎస్. నెం కొచ్చిన్ (5 పా) | ,, |
| 40 నెం. పయనీరు (5 [illegible] | ,, |
| 40 నెం. | [illegible]80-0-0 |
| 100 నెం. పయనీరు | స్టాకులేదు |
| ,, ,, ఇతర రకాలు | 52-0-0 |
| 28 నెం (10 పా) | 19-0-0 |
| 30 నెం ,, | 19-8-0 |
| 32 నెం ,, | 20-0-0 |

### నిడదవోలులో రాయలసీమకు వసూళ్లు

నిడదవోలు, ఆగస్టు 6:—

పా॥ గో॥ జిల్లా ఆంధ్రమహాసభ కన్వీనరు శ్రీ ఇవటూరి చెన్నమల్లికార్జునరావుగారు రాయలసీమకరువునిధికి విరాళములు వసూలు చేయుచున్నారు. సర్ విజయరాగారి పర్యటనసందర్భమున వీరు నిడదవోలు పురజనుల తరపున సుమారు రు 250/- వసూలు సమర్పించిరి.

శ్రీ తల్లాప్రగడ నారాయణమూర్తి శ్రీ పుద్దగిరి వీరాజుగార్లు పరిసరగ్రామాలలో ప్రచారము చేస్తూ కరువునిధికి రొక్కరూపముగాను, వస్తురూపముగాను విరాళములు వసూలు చేయుచున్నారు. నిన్న పెంగవరం గ్రామంలో య 60/-లు కరువునిధికి వసూలుచేసిరి. (స్వ. వి.)

[illegible] తీసుకొనవలెను. దీనికి రాజప్రతినిధి కార్యవర్గంలో [illegible] శాఖసభ్యులకు ఆర్థికశాఖసభ్యులకు పరస్పరసహకార భావం లేదని [illegible] మన్నది. కార్యవర్గంలో నానాగోత్రాలవారివారు రుండుటవల్ల పరస్పరసహకార భావం వృద్ధిచెందుటకుకూడ అవకాశములేదు.

ఆహారద్రవ్యాల [illegible] టుకన్న సప్లయి ఎగుమతుల విషయమై ప్రభుత్వమువారు ప్రదర్శించుచున్న అసమర్థతయే ఈ విషమపరిస్థితికి కారణమని చెప్పవలెను. జీవితావసరములను అన్ని సరకులకు ధరలను నిర్ణయించి రేషనింగువిధానం అమలుజరపడం [illegible] అవసరం. రాష్ట్రీయప్రభుత్వములవారు ఏజెంటులను నియమించుకొని ఇండియాప్రభుత్వంవారే కొనుగోలు విక్రయము సాగింపవలెను. ప్రభుత్వమువారు అధికఆహారోత్పత్తికై ప్రచారము సలుపుచున్నారేగాని దానిఫలితాలుగురించి ఒకమాట చెప్పడంలేదు.

అన్నిటికంటే ముఖ్యమైన విషయము మరొకటి యున్నది. ప్రభుత్వంవారు రాజకీయవిషయాలలో తమ విధానాన్ని మార్చుకొని ప్రజలసహకారం పూర్తిగ పొందినగాని ఈ సమస్యను తృప్తికరంగా పరిష్కరింపవీలుండదు.

పిమ్మట అబ్దులుగని గారు వుపన్యసింప మొదలిడిరి. వీరి ఉపన్యాసము ముగియుటకు ముందే సభ రేపటికి వాయిదా వేయబడెను.

## మదరాసు రేడియో

(11-8-1943 బుధవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉ 7-30 స్వాగతం. 7-40 రికార్డులు. 8-30 టి.లక్ష్మీనారాయణశాస్త్రి (వీణ)

మ. 1-0 టి. లక్ష్మీనారాయణశాస్త్రి (వీణ) 1-40 రికార్డులు. 2-5 ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు. 2-10 డీ. వి. వాసుదేవన్. 2-30 హైస్కూల్బాలికల కార్యక్రమం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 స్త్రీలకై ఆంగ్లమున ప్రసారం. 5-0 ఆంగ్ల రికార్డులు. 5-30 పి. వీరస్వామిపిళ్లై (నాగస్వరం) 6-15 రికార్డులు 7-0 తమిళప్రసంగం. 7-10 యం. ఆర్. సాంబశివన్. 7-45 జంత్రసమ్మేళనం. 8-0 వీరుస్వామిపిళ్లై (నాగస్వరం) 8-45 అవును అవును - తెలుసునాటిక. (శ్రీ బి. వి. రమణ) 9-0 రాజకుమారి రికార్డులు. 9-45 యూరోపియను సంగీతం. 10-0 సేవలకై ప్రసారం.

(48.73; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0 మదరాసు 1 లో వలె. 2-5 ఫిడేలు. 2-5 తెలుగువార్తలు. 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె.

సా. 4-30 నుండి మదరాసు 1 లో వలె. 6-0 నుండి 7-0 మదరాసు 1 లోవలె 7-0 ఎం. ఆర్. సాంబశివన్. 7-10 గ్రామీణులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె. 9-30 యం. ఆర్. సాంబశివన్. 10-0 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

## స్థానం నరసింహారావుగారికి సికింద్రాబాదులో సన్మానం

(మా విలేఖరులవద్దనుండి)

సికింద్రాబాదు, ఆగస్టు 6:—

సికింద్రాబాదు సాహిత్యపరిషత్తువారు మూడుజమాన్యమున స్థానంవారి నాట్యకళోపన్యాసము జయప్రదముగా జరిగెను. ఆచార్య పరిపల్లి విశ్వనాథశాస్త్రిగారినిసభకు అధ్యక్షులుగా నెన్నుకొనిరి.

స్థానంవారు ఇతరకళలకన్న నాట్యకళ యందలి విశిష్టతను ఆదర్శతను నిరూపించి చెప్పుచు నాట్యకళోపాసనయందు భరతుడు ముదలుకొని నేటివరకును ఆంధ్రులదే అగ్రస్థానమనియు, ఇటీవల నటకులు తమ విధులను సక్రమముగా నెరవేర్చకపోవుటచేత ఆంధ్రనాటకములపిలువ తగ్గి హిందీ సినిమాలయందు కేంద్రీకరించుచున్నదనియు నటులకుండవలసిన లక్షణములు మరియు నాట్యశాస్త్రమని యు నాటకరంగాభివృద్ధికరణకై అందరును శ్రద్ధవహించవలసిన అవసరములను చక్కగా నుపన్యసించిరి. అధ్యక్షులు స్థానంవారి ఉపన్యాసమంతయు పాఠదేయమేనని చెప్పిరి.

పిమ్మట పరిషత్కార్యదర్శి మనజాతి రాజ్యమయులను మథించితిమేని అమూల్యమగు రత్నము లెన్నియోగలవనియు, అందు శ్రీ స్థానం నరసింహారావుగారు సానలుతీరిన జాతీయరత్నమనియు ఆంధ్రాంధ్ర ఆంధ్రులు తిరపున ఈ సాహిత్య పరిషత్తుచేయు మన్న సన్మానమును స్వీకరింపగోరు శ్రీ నరసింహారావుగారికి పుష్పమాలలు పెట్టి పద్దరుశాలువను వెండిపళ్లెమును గ్లాసును ఇచ్చి సన్మానించిరి.

### గుంటూరు

ఆగస్టు 7:— గుంటూరులో నిన్న సాయంకాలము శ్రీ కన్యకాపరమేశ్వరీ భవనములో గుంటూరుగాని ఆర్యవైశ్య ప్రముఖులు, యువకులు చేరి, ఆర్యవైశ్య యువజన సంఘమును స్థాపించిరి. దీని ముఖ్యోద్దేశము మనుష్య సంఘసేవ, మానవసేవ, ఈ సంఘము స్థాపించుటకు ప్రోత్సహించినవారు శ్రీయుతే ఉప్పుటూరి పున్నారావు, కార్యదర్శి వంకటరావు, తూనుగుంట్ల వెంకటరావు, డా॥ గంచర్లపాటి వెంకటసుబ్బారావు, తదితరులు ప్రముఖులు.

### కాకినాడ

ఆగస్టు 7:—బెజవాడ ఫౌండ్రీ వర్కర్సు యూనియన్ తాలూకా 18 మంది సభ్యులను డెమ్. డ్ మెషీనరీ మాన్యు ఫాక్చరింగ్ వర్క్సు యజమానులు పనిలోనుంచి తీసివేసినందుకు కాకినాడ నగర లేబర్ యూనియన్సు కౌన్సిలువారు నిరసన తెలియజేస్తూ సమస్యతీర్చుటకు తీర్మానము గావించిరి. దీనిని వెంటనే పనిలో చేర్చుకొనేందుకు కూడ ప్రభుత్వమువారు తగినచర్య తీసుకొనవలెనని, వారికష్టాలు విచారణ చెయ్యాలని కోరబడెను.

### వెడనలో రాయలసీమ వసూళ్లు

బందరు ఆగస్టు 9:— బందరు తాలూకా వెడన గ్రామస్థులు 1 వ తేదీన బహిరంగ సభను శ్రీ భట్టజ్ఞానకోటయ్యగారి అధ్యక్షతను జరిపిరి. రు 50-11-7 రొక్కమును, 187 శేర్ల బియ్యము వసూలుచేసిరి. 17-7-43 వ తేదీన సర్ విజయరాగారు వేంచేసినపుడు ఆగ్రామస్థులు వాగ్దానముచేసిన 4 బస్తాల బియ్యమును కూడా వసూలుచేసి రవాణా చేయుటకు పర్మిటుకొరకు ఎదురు చూచుచున్నారు.

## క్షామనివారణ సంఘ సంచారం

### రాయలసీమజిల్లాలలో కార్యక్రమం

రాజమహేంద్రవరం, ఆగస్టు 8:—

ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ వెన్నేటి సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:

అనంతపురంలో నియమించబడిన క్షామనివారణ సిఫార్సుసంఘం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి నాయకత్వానరాయలసీమజిల్లాలలో సంచారం చేస్తారు. ఇందు వెన్నేటి సత్యనారాయణ, శ్రీ కోడూరి లక్ష్మీపతి, శ్రీ నరసింహదేవర సత్యనారాయణ, శ్రీ చెరుకువాడ నరసింహం, శ్రీ పులిగడ్డ సుబ్బారావుగారలు గలరు. ఆయాజిల్లాలలో క్షామనివారణకోసం కృషిచేసేవారి వందరినీ సంఘ సభ్యులు సందర్శించి సహకారము కోరుతున్నారు. ప్రతిజిల్లాలోనూ జిల్లా కలెక్టరును సహకారసంఘాల డెప్యూటీ రిజిస్ట్రారును సందర్శించి విత్తనాలు, బట్ట, వైద్యసహాయం, ఇత్యాదులు చర్చిస్తారు. ఆయా జిల్లాలలో క్షామనివారణ కేంద్రాలను గూడా చూడదలచుకున్నారు. ప్రతిజిల్లావారు వారి వారి జిల్లాలలో సంచారానికి ఒక కారును సప్లయిచేయిస్తే కృతజ్ఞులము.

### ఆంధ్రమహాసభ సమావేశం

ఆంధ్రమహాసభ సమావేశం అక్టోబరు 23 24 తేదీలలో బళ్లారిలో జరుగుతుంది. వార్షిక సమావేశానికి ఒకనెల ముందుగా ప్రతినిధులు ఎన్నుకొనబడవలసి వున్నది. అందువల్ల జిల్లామహాసభల కార్యవర్గంవారు, స్థానిక సంఘ సభ్యులూ మారాకను పురస్కరించుకొని ఎన్నికలు సభలనిర్మాణము జరుపగోరుచున్నాము. గ్రామసంఘాలు, తాలూకా సంఘాలుగూడా ఏర్పడాలి.

### సంచారకార్యక్రమం

17-8-43 తేదీన ఉదయం 10-57 గం॥ లకు బళ్లారి చేరుట జిల్లా ఆంధ్రమహాసభకు హాజరగుట సహాయసంఘచర్చలు 18 వ తేదీ కలెక్టరునూ, డెప్యూటీ రిజిస్ట్రారునూ చూచి ఒకటి, రెండు మకాములు చూచుట, 19 వ తేదీ ఆదోనిచేరుట మధ్యమార్గమున ఒకటి, రెండు మకాముల చూచుట, 20-వ తేదీ ఎమ్మిగనూర్, మరికొన్ని క్యాంపులను చూచుట, 21-వ తేదీ ఆదోనినుంచి నంద్యాల 1-50 వెళ్లుట క్యాంపులు చూచుట, 22 నంద్యాల నుంచి జిల్లాసభకు హాజరై సహాయసంఘ సిఫార్సులు ఆలోచించుట, 23 నంద్యాల నుంచి గుంతకల్లు రైలుపైవచ్చి కనకంపల్లె క్యాంపు చూచుట, 24 వ తేదీ గుత్తి 10 గం. జిల్లామహాసభ వర్కర్లసభ 25 గుత్తి కార్యవర్గసభ క్యాంపులతనిఖీ 26 తాడిపత్రి ఒకటి రెండు క్యాంపులచూచుట 27 కడపజిల్లా సమావేశం, సహాయసంఘం వర్కర్లసభ 28 చిత్తూరు జిల్లా సమావేశం వర్కర్లసభ 29 తేదీకి మద్రాసుచేరుట.

### టోలుగేటు రుసుము వసూలు చేయబడదు

మదరాసు, ఆగస్టు 10:—

రోడ్లపైని, వంతెనలపైని బండ్లకు రుసుము వసూలు చేయవలెనని 1942 డిశంబరులో ప్రభుత్వంవారు ప్రకటించియుండిరి. ఇపుడు యుద్ధంవలన రవాణాసౌకర్యాలు తగ్గినందున, ప్రస్తుతం గేటువస్తులు వసూలు చేయుట మానుకొనుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.


# కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.



# నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది

మీ టైర్లు, కావ్యాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకి పంపి జాగ్రత్త చేసుకొనండి.



# అతిమూత్రం, మధుమేహము

లను వారమురోజులలో నివారణ చేయు ఔషధము.

యెక్సారన్ సీసా రు. 2—0—0

గనోరియా లేక పచ్చసెగను, బాధను తక్షణము నివారణ చేయు

గన్‌రన్ సీసా రు. 2—0—0

శివ్రన్ అండు కో., తణుకు.



# అగ్ని, మోటారుకారు భీమాకు

•యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.



# పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైక్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిర